# ప్రజాజ్యోతి

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 17 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 70 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: అష్టమి - 15:09:36 వరకు నక్షత్రంధనిశ్ఠ - 24:50:46 వరకు కరణంకౌలవ - 15:09:36 వరకు, తైతిల - 27:24:43 వరకు పక్షంకృష్ణ యోగంబ్రహ్మ - 26:07:47 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## తమిళనాడు సీఎం, మంత్రులకు శాఖల కేటాయింపు

**విజయ్ వద్దే హోం, పోలీస్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్**
**సెంగొట్టియన్‌కు ఆర్థిక శాఖ కేటాయింపు**

చెన్నై,మే16(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి విజయ్ సిఫార్సు మేరకు మంత్రులకు శాఖలను కేటాయిస్తూ లోక్ భవన్ శనివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ముఖ్యమంత్రి విజయ్ తన వద్ద హోం, పోలీస్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్,

మిగతా1 2లో..

## 18న కేరళలో యూడీఎఫ్ ప్రభుత్వం

**నేడు గవర్నర్‌కు మంత్రుల జాబితా**
**కాబోయే సీఎం అభ్యర్థి సతీషన్ వెల్లడి**

తిరువనంతపురం,మే16(ప్రజాజ్యోతి): కేరళంలో యూడీఎఫ్ ప్రభుత్వం 18న కొలువు తీరనుంది. మంత్రివర్గం ఏర్పాటుపై భాగస్వామ్య పార్టీలతో చర్చలు జరుగుతున్నాయని, ఈనెల 17వ తేదీ ఆదివారంనాడు మంత్రుల జాబితాను గవర్నర్‌కు అందజేస్తామని ముఖ్యమంత్రిగా పగ్గాలు

మిగతా 2లో..



## సెమీ కండక్టర్ల విషయంలో భారత్
# దూసుకెళ్తోంది

**మన సంస్కృతీసంప్రదాయాలు చిరస్మరణీయం**

- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడి
- యూనికార్న్ సంస్థలు వందకు చేరాయని ప్రకటన
- నెదర్లాండ్స్ పర్యటనలో ప్రధాని మోడీ
- మోడీకి ప్రవాసభారతీయులు ఘన స్వాగతం



న్యూఢిల్లీ,మే16(ప్రజాజ్యోతి): సెమీకండక్టర్ల విషయంలో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారతదేశం అభివృద్ధిలో దూసుకెళ్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉందని చెప్పారు. దేశంలో ప్రస్తుతం నెలకు 20 బిలియన్ డాలర్ల డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయని తెలిపారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని.. ప్రస్తుతం అవి 100కు చేరాయన్నారు. సెమీకండక్టర్ల అంశంలోనూ భారత్ ముందడుగు వేసిందని.. ఆ దిశగా పనులు కూడా జరుగుతున్నాయని పేర్కొన్నారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులను కలిశారు. వారితో మాటామంతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలపై ప్రశంసలు కురిపించారు. లక్ష్యాలను అధిగమించి వారు పని చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రధానికి ఘనస్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ

మిగతా 2లో..

## ఐసిస్ టెర్రరిస్ట్ అబూ బిలాల్ అల్ మినుకీ హతం

**నైజీరియాతో కలసి అంతమొందించిన అమెరికా**
**ఉగ్రవాదిని అంతమొందించినట్లు ప్రకటన**

వాషింగ్టన్,మే16(ప్రజాజ్యోతి): ఉగ్రసంస్థ ఐసిస్‌కు చెందిన మరో మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టును మట్టుపెట్టామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ప్రకటించారు. నైజీరియా దళాలతో కలిసి అమెరికా దళాలు ఐసిస్ టెర్రరిస్టు అబూ బిలాల్ అల్ మినుకీని అంతం చేశాయని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలను

మిగతా 2లో..



## జూన్ 25 నుంచి
# సర్ ప్రక్రియ

**ఇంటింటికి వెళ్లి బిఎల్‌వోల పరిశీలన**
**సీఈవో సుదర్శన్ రెడ్డి వెల్లడి**




హైదరాబాద్,మే16(ప్రజాజ్యోతి): దేశ వ్యాప్తంగా సర్ పక్రియ ప్రారంభమైందని.. తెలంగాణలో జూన్ 25 నుంచి ఈ పక్రియ మొదలవుతుందని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇంటింటికీ వెళ్లి బీఎల్‌వో లు ప్రత్యేక సర్వే చేస్తారని అన్నారు. ప్రతి ఓటరుకూ ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని.. ప్రతి ఇంటినీ కనీసం మూడు సార్లు బీఎల్‌వో సందర్శిస్తారని చెప్పారు. కొత్త ఓటర్ల వివరాలను ఫారం-6లో ప్రత్యేకంగా నమోదు చేస్తారన్నారు. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ

మిగతా 2లో..




## పెట్రో ధరల పెంపుతో
# సామాన్యులపై భారం

**హైదరాబాద్‌లో సీపీఐ(ఎం) నిరసన ప్రదర్శన**

హైదరాబాద్,మే16(ప్రజాజ్యోతి): పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్యులపై నేరుగా ప్రభావం పడుతుందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మోదీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు నశించాలి. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని ఆపేలా కృషిచేయాలని డిమాండ్ చేశారు. మోదీ చెబుతున్న పొదుపు మంత్రంతో దేశాభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. గ్యాస్ ధరల పెంపుతో ఇప్పటికే అనేక పరిశ్రమలు

మిగతా 2లో..

## ధరల పెంపు దారుణం

- పెట్రో ధరల పెంపు.. ప్రజల నెత్తిన పిడుగు
- ఈ నిర్ణయంతో అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం
- ఎక్స్‌లో పోస్ట్ చేసిన ముఖ్యమంత్రి రేవంత్

హైదరాబాద్,మే16(ప్రజాజ్యోతి): పెట్రో ధరల పెంపు వల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై స్పందించారు. నరేంద్ర మోదీ

మిగతా 12లో..



## పోలీసులకు లొంగిపోయిన
# భగీరథ

**లాయర్ల సమక్షంలో అప్పగించానన్న బండి**

**నార్సింగ్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు పోలీసుల వెల్లడి**

హైదరాబాద్,మే16(ప్రజాజ్యోతి): పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ్ ఎట్టకేలకు పోలీసుల ఎదుట లొంగిపోయారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కుమారుడు భగీరథ్‌ను అడ్వకేట్ల సమక్షంలో పోలీసులకు అప్పగించారు. చట్టం మీద గౌరవంతోనే భగీరథ్‌ను పోలీసులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. చట్టం ముందు అందరూ సమానమే.. చట్టానికి అందరూ లోబడి ఉండాల్సిందే అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ..'నా కుమారుడు భగీరథ్‌పై పోక్సో కేసు ఆరోపణలు వచ్చాయి. చట్టాలపై ఉన్న గౌరవంతో అడ్వకేట్ల ద్వారా పోలీసుల విచారణకు అప్పగించాను. నేను ఇంతకు ముందే చెప్పా.. చట్టం ముందు నా బిడ్డ అయినా, సామాన్యుడైనా సమానమే. అందరం చట్టాలకి లోబడి ఉండాల్సిందే. మా అబ్బాయి ఏ తప్పూ చేయలేదని పదేపదే చెబుతున్నాడు. వాస్తవానికి ఫిర్యాదు రాగానే స్టేషన్‌లో అప్పగిద్దామని అనుకున్నా. లాయర్లను సంప్రదించి మా వద్ద ఉన్న ఆధారాలను

మిగతా 2లో..

## త్రిభాషా సూత్రం తప్పనిసరి

- సీబీఎస్ఈ లాంగ్వేజీ విధానంలో మార్పులు
- త్రిభాషా సూత్రం తప్పనిసరి చేస్తూ ఆదేశాలు
- ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్‌కు లోబడి మార్పు

న్యూఢిల్లీ,మే16(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ స్కూళ్లలో లాంగ్వేజ్ విధానంలో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయి. రాబోయే 2026 జులై 1 నుంచి 9, 10 తరగతుల విద్యార్థులకు 'మూడు భాషల విధానాన్ని తప్పనిసరి చేస్తూ సీబీఎస్ఈ అధికారికంగా సర్క్యులర్ జారీ చేసింది. జాతీయ విద్యా విధానం, నేషనల్ కరిక్యులం ఫ్రేమ్‌వర్క్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్ సూచనలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు వెల్లడించింది. 2026-27 విద్యా సంవత్సరానికి గానూ ఎన్‌సీఈఆర్‌టీ విడుదల చేసిన నూతన సిలబస్‌ను సమీక్షించిన తర్వాతే ఈ మార్పులు చేసినట్లు బోర్డు స్పష్టం చేసింది. ఏప్రిల్‌లోనే

మిగతా 12లో..

# అరెస్టుల పర్వం

- నీట్ పేపర్ లీక్ కేసు
- బాటనీ టీచర్ మనీషా అరెస్ట్
- ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి
- మోడీని డిమాండ్ చేసిన రాహుల్





పుణె,మే16(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీక్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మరో కీలక సూత్రధారి, పుణెకు చెందిన బోటనీ టీచర్ మనీషా మందారేను సీబీఐ అరెస్ట్ చేసింది. ఆమె నీట్ బయాలజీ ప్రశ్నాపత్రం లీక్ కావడంలో కీలక పాత్ర పోషించినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. పుణెకు చెందిన మనీషా బోటనీ విభాగంలో సీనియర్ అధ్యాపకురాలు మనీషాను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ పక్రియలో స్జబెక్ట్ ఎక్స్‌పర్ట్‌గా నియమించింది. ఏప్రిల్ నుంచి ఆమె కొందరు నీట్ అభ్యర్థులకు తన ఇంటి వద్దే శిక్షణా తరగతులను నిర్వహించారు. ఆ సమయంలోనే ఆమె వారికి నీట్ పరీక్షకు సంబంధించిన బోటనీ, జువాలజీ పేపర్లలోని ప్రశ్నలను లీక్ చేశారు. ఆ ప్రశ్నలను నోట్ బుక్‌లో రాసుకోవాలని, టెక్స్ బుక్‌లో మార్క్ చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆమె లీక్ చేసిన

మిగతా 12లో..

# సంపాదకీయం

## ఆర్థిక కార్యాచరణ అత్యవసరం !

నాలుగు రాష్ట్రాలఅసెంబ్లీ ఎన్నికలు ముగిశాక బిజెపిలో కనిపించినంత ఆనందం మిగతా పార్టీల్లో కనిపించలేదు. కేరళలో అధికారం దక్కించుకున్నా కూడా కాంగ్రెస్ లో అంతటి ఆనందం కనిపించలేదు. బెంగాల్ దక్కడంతో బిజెపిలో ఎక్కడలేని ఆనందం, ఉత్సాహం కనిపించింది. ఆ ఆనందాన్ని ప్రజలతో పంచుకునేందుకు బిజెపి సిద్దంగా లేదు. ఎందుకంటే పెట్రో,డీజిల్ ధరలు పెంచడం, ఆర్థిక వ్యవస్త రోజురోజుకూ కుదేలవ్వడంతో ప్రజల్లో ఒకింత నిరాసక్తి కనిపిస్తోంది. కొత్తగా రెండు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఆనందంలో ఉండగానే దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర కష్టనష్టాల నెదుర్కొంటున్న వాస్తవాన్ని గుర్తించారు. హైదరాబాద్ పర్యటనలో ఆయన చేసిన వ్యాఖ్యలు రానున్న ముప్పును ముందే గమనించి చేసిన హెచ్చరికగా గుర్తించాలి. ఈ క్రమంలో ఒక్క బంగారం దిగుమతులే కాకుండా దేశీయ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్న ఆహార దిగుమతులను కూడా నిలిపి వేయడం మంచిదని ప్రధాని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిది. ఆర్థిక వ్యవస్థ రానున్న రోజుల్లో మరింత బలహీనం కానుందన్న కఠోర సత్యాన్ని మోడీ ఒప్పుకున్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చేసిన తప్పులకు ప్రజలు త్యాగాలు చేయాలని ప్రధానమంత్రి పిలుసపునిస్తున్నట్లుగా ఉంది. అందువల్ల రాజకీయ నాయకులకు సంబంధించి విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తే తప్ప సంక్షోభాన్ని గట్టెక్కలేమని ప్రధాని మోడీ గుర్తించడం లేదు. ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ సంయుక్త దాడులతో మొదలు పెట్టిన యుద్ధం ప్రారంభమై ఈ నెలాఖరుకు మూడు నెలలు పూర్తవుతాయి. ఫిబ్రవరి 28న మొదలైన ఈ యుద్ధం ఇప్పట్లో ముగస్తుందనడానికి లేదు. ట్రంప్ రోజుకో మాట మాట్లాడుతున్నారు. ఆయన తీరు చూస్తుంటే యుద్ధం ఆగిపోయే సూచనలు కానరావడం లేదు. పశ్చిమాసియాలోని దేశాలన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఆ యుద్ధంలో పాల్గొంటూనే ఉన్నాయి. ఈ క్రమంలో చమురు సరఫరా నిలిచి పోయింది. హోర్ముజ్ జలసంధి వద్ద అమెరికా ,ఇరాన్‌లు పట్టుబిగించాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 107 డాలర్లుగా ఉన్నది; రూపాయి మారకం విలువ డాలర్‌కు రూ.96కు చేరువలో ఉన్నది. రూపాయి విలువ ఎన్నడూ ఇంతగా పతనం కాలేదు. నిత్యం దాని ధర పతనం అవుతూనే ఉంది. దీనికి కారణం ఇబబడిముబ్బడిగా దిగుమతులే కారణమని చెప్పనక్కరలేదు. విదేశీ మారక నిల్వలు తగ్గిపోతున్నాయి. అధికారికంగా వినియోగ ధరల సూచీ ద్రవ్యోల్బణం 3.5శాతం కాగా ఆహార ద్రవ్యోల్బణం 4.33శాతంగా ఉంది. గృహావసరాల ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.913 కాగా కమర్షియల్ సిలిండర్ ధర రూ.3077 నుంచి రూ.3237 దాకా ఉంటోంది; డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణం 8.3శాతంగా ఉంది. ఇవన్నీ కూడా మన ఆర్థిక దౌర్బల్యాన్ని సూచిస్తున్నాయి. నేరుగా ఇవన్నీ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నవని గుర్తించాలి. దీనిని తట్టుకుని నిలబడేందుకు ధరలు పెంచడం మార్గం కాదు. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరగడానికి చర్యలు తీసుకోవడం లేదు. దేశీయంగా ఆహార వస్తువులను ప్రజలకు నేరుగా, చౌకగా అందించే ప్రణాళికలు చేయడం లేదు. తెలుగు రాష్ట్రాలను తీసుకుంటే ఇక్కడ వరి, మిర్చి, శనగ,మక్కజొన్న తదితర పంటలు విపరీతంగా పండుతున్నాయి. ఇవి పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. అలాగే కొనుగోలుదారులకు సరసమైన ధరలకు వస్తువులు దక్కడం లేదు. ఈ వ్యత్యాసాన్ని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. బంగారం దిగుమతులను నిలిపివేయడంతో పాటే ఇతర నిత్యావసరాల దిగుమతులను కూడా నిలిపివేయాలి. దేశీయంగా పండుతున్న పంటలకు పోటీగా వస్తున్న ఆహారా ధాన్యాల దగుమతులపై ఆంక్షలు విధించాలి. అలాగే మనవద్ద గోదాముల్లో మూలుగుతున్న ఆహార ధాన్యాలను ఉచితంగా కాకుండా ప్రజలకు సరసమైన ధరలకు అందించాలి. అలాగే అన్ని విషయాలలోను పొదుపు పాటించి తీరాలి. ఇంధన వినియోగం, వంటనూనెలు, ఎరువులు మొదలైన వాటి వినియోగంలో పొదుపు అవసరమే. అందుకోసం అనవసర దిగుమతులను పూర్తిగా నిరోధించాలి. అననింటికి మించి ప్రజాప్రతినిధుల దుబారాలపై ఆంక్షలు విధించాలి. జీతభత్యాలు, ఉచిత పథకాలపైనా కొంతకాలం ఆంక్షలు విధించాలి. ఈ విషయంలో పాలకులు ముఖ్యంగా ప్రధాని మోడీ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. అడ్డూ అదుపూ లేకుండా ఇంధన వినియోగానికి కారణమవుతున్న కాన్వాయ్‌లను రద్దు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు విదేశీ మారకద్రవ్యం నిల్వలను మళ్లీ సమృద్ధం చేయడానికి కఠిన చర్యలు అవలంబించాల్సిందే. ఇవన్నీకూడా ఎమర్జెన్సీ కింద అమలు కావాలి. రూపాయి మారకం రేటును స్థిరీకరించకుంటే మన విదేశీమారక నిల్వలు హరించకు పోతాయి. అందుకోసం రూపాయి మారకం రేటు స్థిరపరచేందుకు అసవరమైన చర్యలను తక్షణం అమలు చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమిష్టి నిర్ణయాలు అవసరం. ఆర్థిక నిపుణులతో చర్చించాలి. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి సూచనలు సలహాలు తీసుకోవాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కఠిన చర్యలకు ఉపక్రమించాలి. తక్షణ ప్రాతిపదికన చేపట్టవలసిన చర్యలపై సలహాలు ఇచ్చేందుకు తలపండిన ఆర్థికవేత్త నేతృత్వంలో ఒక నిపుణుల బృందాన్ని ఏర్పాటు చేయాలి. ఇలా గ్రామాల నుంచి పట్టణాల వరకు నిరంతరంగా అభిప్రాయాలను సేకరించి, క్రోడీకరించాలి. మన దేశ వనరులు, వినియోగం, దిగుమతులను విశ్లేషించాలి. ఎక్కడ ఖర్చులు తగ్గించవచ్చో అన్నది ప్రజలతో పాటు, మేధావుల నుంచి సూచనలు స్వీకరించాలి. అప్పుడే మనకు ఒక పరిష్కారం దొరుకుతుంది. అంతే తప్ప కాన్వాయ్‌లలో ఒకటి రెండు కార్లను తగ్గించడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ చక్కబడదని ప్రధాని మోడీ త్వరగా గుర్తిస్తే మంచిది.

## ఐసిస్ టెర్రరిస్ట్ అబూ బిలాల్ అల్ మినుకీ హతం

మొదటిపేజీ తరువాయి..

పర్యవేక్షించే అతడు సంస్థలో నెం.2 నాయకుడిగా ఉండేవాడని ట్రంప్ చెప్పారు. ఆఫ్రికాలో దాక్కుంటే తనను ఎవరు ఏమీ చేయలేరని అతడు భావించాడని అన్నారు. కానీ అతడి సమాచారం తమకు నిత్యం అందుతూనే ఉందన్న విషయాన్ని మాత్రం పసిగట్టలేకపోయాడని ఎద్దేవా చేశారు. ఆఫ్రికా ప్రజలకు అతడి పీడ విరగడయ్యిందని కూడా ట్రంప్ వ్యాఖ్యానించారు. అతడి ఉగ్రనీడ తొలగిపోయిందని చెప్పారు. అబూ బిలాల్ అంతంతో ఐసిస్ గ్లోబల్ కార్యకలాపాలకు కూడా పెద్ద దెబ్బతగిలిందని చెప్పారు. ఈ మిషన్‌లో అమెరికా దళాలకు సహకరించిన నైజీరియా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అమెరికా, నైజీరియా సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. అతడి మృతితో ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలు మరింత బలహీనమవుతాయని ట్రూత్‌లో ట్రంప్ పోస్టు పెట్టారు. నా ఆదేశాల మేరకు అమెరికా బలగాలు, నైజీరియా భద్రతా బలగాలు ఐసిస్ అగ్ర కమాండర్ అబు-బిలాల్ అల్-మినూకిని మట్టుబెట్టాయి. ఐసిస్‌లో రెండో అత్యున్నత హోదాలో ఉన్న మినూకి ఆఫ్రికాలో దాక్కోగలనని భావించాడు. కానీ మా గూఢచార వర్గాలు అక్కడా ఉన్నాయనే విషయం తెలుసుకోలేక పోయాడు. ఇక అతడు ఆఫ్రికా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయలేడు. అమెరికన్లు లక్ష్యంగా ఆపరేషన్లకు ప్లాన్ చేయడంలో సహకరించలేడు. అమెరికాతో కలిసి పనిచేసిన నైజీరియా ప్రభుత్వానికి థాంక్స్‘ అని ట్రంప్ రాసుకొచ్చారు. నైజీరియాలో జన్మించిన మినూకి ఇస్లామిక్ స్టేట్ వెస్ట్ ఆఫ్రికా ప్రావిన్స్ సీనియర్ కమాండర్. ఇస్లామిక్ స్టేట్ తరఫున టెర్రర్ సెల్స్‌కు సూచనలు ఇవ్వడం, అంతర్జాతీయ నిధులను దారి మళ్లించడం వంటి కార్యకలాపాల్లో పాల్గొనేవాడు. ఆ ఆరోపణలతో 2023లో అమెరికా అతడిని ఉగ్రవాదిగా గుర్తించింది.

## త్రిభాషా సూత్రం తప్పనిసరి

మొదటిపేజీ తరువాయి..

విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ.. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా జులై నుంచి ఒక పరివర్తన పక్రియ ద్వారా దీనిని అమలు చేయనున్నారు. కొత్త నిబంధన ప్రకారం విద్యార్థులు అభ్యసించే మూడు భాషల్లో కనీసం రెండు భాషలు కచ్చితంగా స్థానిక భారతీయ భాషలై ఉండాలి. ఒకవేళ విద్యార్థులు ఫ్రెంచ్, జర్మన్ వంటి విదేశీ భాషలను చదవాలనుకుంటే.. మిగిలిన రెండు భాషలు భారతీయ భాషలైనప్పుడు మాత్రమే దానికి అనుమతి ఉంటుంది. లేదా విదేశీ భాషను 4వ అదనపు భాషగానూ ఎంచుకోవచ్చు. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు గానూ ఈ నూతన విధానంలోని మూడో భాషకు 10వ తరగతిలో బోర్డు పరీక్ష ఉండదు. స్కూల్ స్థాయిలోనే ఇంటర్నల్ అసెస్‌మెంట్ ద్వారా దీనికి మార్కులు లేదా గ్రేడులు ఇస్తారు. అయితే ఇందులో పాస్ కావడం మాత్రం తప్పనిసరి.

మిడిల్ స్టేజ్(మిడిల్ స్కూల్), సెకండరీ స్టేజ్ చదువుల మధ్య లాంగ్వేజ్ స్కిల్స్, గ్రామర్, రీడింగ్ కాంప్రహెన్షన్ వంటి అంశాలలో 75 నుంచి 80 శాతం వరకు పోలికలు ఉంటాయని బోర్డు పేర్కొంది. అందువల్ల ప్రస్తుతానికి 9వ తరగతి విద్యార్థుల కోసం ఎన్‌సీఈఆర్‌టీ రూపొందించిన 6వ తరగతి స్థాయి పాఠ్య పుస్తకాలనే ఉపయోగించనున్నారు. ఈ పుస్తకాలతో పాటు స్థానిక, రాష్ట్ర స్థాయి సాహిత్యానికి సంబంధించిన కథలు, కవితలను కూడా సిలబస్‌కు అదనంగా చేర్చాలని స్కూళ్లను ఆదేశించింది. దీనికి సంబంధించిన పూర్తి గైడ్‌లైన్స్‌ను 2026 జూన్ 15 నాటికి సీబీఎస్ఈ విడుదల చేయనుంది. జులై 1లోపు 19 అధికారిక భారతీయ భాషలకు సంబంధించిన 6వ తరగతి ఖీ3 పాఠ్య పుస్తకాలను బోర్డు అందుబాటులోకి తీసుకురానుంది. తాజా నిర్ణయంతో భారతీయ భాషలను ప్రవేశపెట్టడం వల్ల స్కూళ్లలో అర్హులైన ఉపాధ్యాయుల కొరత ఏర్పడే అవకాశం ఉందని బోర్డు గుర్తించింది. దీని కోసం పాఠశాలలకు కొన్ని కీలకమైన మినహాయింపులు, ప్రత్యామ్నాయ మార్గాలను సూచించింది.

## తమిళనాడు సీఎం, మంత్రులకు శాఖల కేటాయింపు

మొదటిపేజీ తరువాయి..

మహిళా సంక్షేమం, యువజన సంక్షేమం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ వాటర్ సప్లై శాఖలను ఉంచుకున్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, పేదరిక నిర్మూలన, నీటిపారుదల ప్రాజెక్టుల శాఖలను ఎన్.ఆనంద్‌కు అప్పగించారు. పబ్లిక్ వర్క్స్, హైవేస్, మైనర్ పోర్ట్స్, క్రీడల అభివృద్ధి శాఖలను ఆదవ్ అర్జునకు కేటాయించారు. ఆరోగ్యం, మెడికల్ ఎడ్యుకేషన్, ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖలను డాక్టర్ కె.జి.అరుణ్ రాజ్‌కు అప్పగించారు. ఫైనాన్స్, పెన్షన్స్ శాఖల బాధ్యతలను కె.ఎ.సెంగొట్టయ్యన్‌కు అప్పగించగా.. ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్, కన్స్యూమర్ ప్రొటెక్షన్, ప్రైస్ కంట్రోల్ శాఖలను పి.వెంకటరమణన్‌కు కేటాయించారు. విద్యుత్, న్యాయ, జైళ్లు, అవినీతి నిరోధక శాఖలను ఆర్.నిర్మల్ కుమార్‌కి కేటాయించారు. స్కూల్ ఎడ్యుకేషన్, తమిళ అభివృద్ధి, సమాచార ప్రచార శాఖ, కల్చర్, ఫిల్మ్ టెక్నాలజీ శాఖలను రాజ్ మోహన్‌కు అప్పగించారు. మైన్స్ అండ్ మినరల్స్ శాఖను డాక్టర్ టి.కె.ప్రభుకు కేటాయించగా.. ఇండస్ట్రీస్, ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ శాఖల బాధ్యతలను సెల్వి ఎస్.కీర్తనకు అప్పగించారు. ఆయా శాఖలను మంత్రులకు కేటాయిస్తూ లోక్ భవన్ ప్రకటన విడుదల చేసింది. తమిళగ వెట్రి కళగం అధినేత జోసెఫ్ విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా మే 10న ప్రమాణ స్వీకారం చేశారు. చెన్నై జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో విజయ్‌తో పాటు మరో తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఎన్.ఆనంద్, ఆదవ్ అర్జున, అరుణ్ రాజ్, సెంగొట్టయ్యన్, బి.వెంకటరమణన్, నిర్మల్ కుమార్, రాజ్ మోహన్, డాక్టర్ టి.కె.ప్రభు, ఎస్.కీర్తనలకు మంత్రివర్గంలో చోటు కల్పించారు.

# సెమీ కండక్టర్ల విషయంలో భారత్ దూసుకెళ్తోంది

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా.. భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఈయూ దేశాలనుద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయి. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవి. ఇప్పుడు 100కిపైగా ఉన్నాయి. భారత్‌లో సెమీ కండక్టర్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయి. మేడిన్ ఇండియా చిప్‌లు తయారవుతున్నాయి. ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించగలిగాం. భారత్‌లో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదయ్యారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారు. ఈయూ దేశాల జనాభా మొత్తం కలిపినా 64 కోట్ల మంది కూడా లేరని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. 'ఇంతటి ప్రేమ, ఉత్సాహాన్ని చూసి నెదర్లాండ్స్‌లో ఉన్నానన్న సంగతి ఒక్క క్షణం మర్చిపోయాను. భారతదేశంలోనే ఓ ఉత్సవానికి హాజరైనట్లు అనిపించింది. భారత స్నేహానికి ది హేగ్ సజీవ చిహ్నంగా మారిందని అనిపిస్తోంది. నేను నెదర్లాండ్స్ నాయకత్వంతో మాట్లాడిన ప్రతిసారీ వారు ప్రవాస భారతీయులను ప్రశంసిస్తూనే ఉంటారు. నెదర్లాండ్స్ సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు మీరు చేసిన సేవకు ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడు. మీ పూర్వీకులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్నో విషయాలను వదిలేశారు. కానీ కొన్ని విషయాలు ఎల్లప్పుడూ వారితోనే ఉండిపోయాయి. భారతదేశ మట్టి పరిమళం, పండుగల జ్ఞాపకాలు, భక్తి గీతాల రాగాలు, పూర్వీకులు అందించిన విలువలు వారితోనే ఉన్నాయి. కాలక్రమేణా ఎన్నో సంస్కృతులు కనుమరుగయ్యా యనే వాస్తవానికి మానవ చరిత్రే సాక్ష్యం. కానీ భారతదేశ విభిన్న సంస్కృతి ఇప్పటికీ మన ప్రజల హృదయాల్లో బలంగా ఉంది. తరాలు మారాయి, దేశాలు మారాయి, పరిసరాలు మారాయి, కానీ కుటుంబ విలువలు, మనం ఒక సమూహానికి చెందినవారమనే భావన ఎన్నడూ మారలేదు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున, 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. దశాబ్దాల తర్వాత భారతదేశంలో సంపూర్ణ మెజారిటీతో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడింది. అప్పటి నుంచి కోట్లాది మంది భారతీయుల నమ్మకం నన్ను ఆగనివ్వదు, అలసిపోనివ్వదు' అని చెప్పుకొచ్చారు.

## 18న కేరళలో యూడీఎఫ్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

చేపట్టనున్నట్టు వీడీ సతీశన్ తెలిపారు. మే 18న తనతో పాటు మంత్రులంతా ప్రమాణస్వీకారం చేస్తారని చెప్పారు. ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ (ఐయూఎంఎల్) నేతలతో శనివారంనాడు సమావేశానంతరం మీడియాతో సతీశన్ మాట్లాడుతూ, రాజకీయ ప్రత్యర్థులు ఎన్ని విమర్శలుచేసినా సెక్యులర్ విధానాన్ని కొనసాగించేందుకు తాము కట్టుబడి ఉన్నట్టు సతీశన్ చెప్పారు. 'కేరళంలో కొన్ని శక్తులు విద్వేష ప్రచారం సాగిస్తున్నాయి.కానీ ముస్లిం లీగ్, వారి నేత పనక్కాడ్ సైయిద్ సాదిఖ్ అలి బలమైన సెక్యులర్ విధానాలకు కట్టుబడి ఉన్నారు. యూడీఎఫ్ కూడా సెక్యులర్ విధానానికి కట్టుబడి ఉంది. ఈ విధానాన్ని కొనసాగిస్తాం' అని వివరించారు. ఎన్నికల ప్రచారంలో ఐయూఎంఎల్‌తో యూడీఎఫ్ పొత్తును బీజేపీ, సీపీఎం లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు చేశాయని, కానీ ప్రజలు ఆ ఆరోపణలను తిప్పికొట్టి 102 సీట్లలో తమను గెలిపించారని సతీశన్ చెప్పారు. కాగా, దీనికి ముందు కాంగ్రెస్ సీనియర్ నేత రమేష్ చెన్నితాల నివాసానికి వెళ్లి సతీశన్ కలుసుకున్నారు. మంత్రివర్గం కూర్పు, శాఖలపై ఆయనతో చర్చించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దశాబ్ద కాలంగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌పై యూడీఎఫ్ విజయం సాధించింది. 140 స్థానాల్ల 102 సీట్లు గెలుచుకుంది. 2021 నుంచి విపక్ష నేతగా సతీశన్ వ్యవహరిస్తూ ఎల్‌డీఎఫ్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవడంతో ఆయనను సీఎం అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధికారికంగా ప్రకటించింది.

# పెట్రో ధరల పెంపుతో సామాన్యులపై భారం

మొదటిపేజీ తరువాయి..

మూతపడి కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.దేశం నేడు తీవ్రమైన దుర్భర పరిస్థిలో ఉందని చెప్పారు. నేరం చేసేవాడు ఒకడైతే ప్రజలకు శిక్ష వేసే పరిస్థితి నేడు నెలకొందని ఆరోపించారు. అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధం ఆగితే ఈ ధరలు పెంచాల్సిన అవసరం ఉండదన్నారు. అయితే, ప్రధాన మంత్రి మోడీ యుద్ధ నివారణ చర్యలు తీసుకోకుండా, అమెరికాకు దాసోహం అయిపోయి ట్రంప్‌నకు సాష్టాంగ నమస్కారం చేస్తూ ప్రజలు ధరలను భరించాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు జ్యోతి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య, పాలడుగు భాస్కర్, మల్లు లక్ష్మి, బండారు రవికుమార్, సీనియర్ నేత డీజీ.నర్సింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# జూన్ 25 నుంచి సర్ ప్రక్రియ

మొదటిపేజీ తరువాయి..

ఎన్యుమరేషన్ అవకాశం ఉందని తెలిపారు. హెల్ప్‌లైన్ 1950తో పాటు కాల్ యువర్ బిలెస్‌వో సదుపాయం కల్పించినట్లు చెప్పారు. ఎన్యుమరేషన్ దశలో ఫారం తప్ప అదనపు పత్రాలు అవసరం లేదని సీఈవో తెలిపారు. ఫారం ఇచ్చిన వారందరి పేర్లు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో చేర్చుతారని, ఫారం ఇవ్వని ఓటర్ల జాబితా బూత్ వారీగా ప్రదర్శిస్తారని తెలిపారు. డ్రాఫ్ట్ రోల్స్ తర్వాత అభ్యంతరాలను స్వీకరిస్తామని చెప్పారు. పుట్టిన తేదీ ఆధారంగా పత్రాల సమర్పణకు




నిబంధనలు వర్తిస్తాయన్నారు. 1987 జూలై 1కు ముందు పుట్టిన వారికి ఒకే పత్రం సరిపోతుందని.. 1987 - 2004 మధ్య పుట్టిన వారికి తల్లిదండ్రుల వివరాలు కూడా తప్పనిసరి అని చెప్పారు. 2004 తర్వాత జన్మించిన వారికి తల్లిదండ్రుల పత్రాలు తప్పనిసరన్నారు. 2002లో రాష్ట్రంలో సర్ చేశారని సీఈవో తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలన్నదే ఎస్ఐఆర్ ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో 3.45 కోట్ల ఓటర్లు, 35 వేల పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. పొలిటికల్ పార్టీలకు కూడా దీనిపై సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎన్యుమరేషన్ తర్వాత డ్రాఫ్ట్ విడుదల చేస్తామని.. అందులో చూసుకొని ఓటర్లు మార్పు, చేర్పులు చేసుకోవచ్చని సీఈవో సుందర్శన్ రెడ్డి వెల్లడించారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే, జూలై 31న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల ఉంటుందని అన్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ ఉంటుంది. అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల విడుదల చేస్తారు.

# పోలీసులకు లొంగిపోయిన భగీరథ

మొదటిపేజీ తరువాయి..

నా కుమారుడు వారి ముందుంచాడు. వాటిని చూసి కేసు కొట్టేస్తారని.. బెయిల్ తప్పకుండా వస్తుందని లాయర్లు చెప్పారు. అందుకే కొంత జాప్యం జరిగింది. ఈరోజు కూడా బెయిల్ వస్తుందనే లాయర్లు చెబుతున్నారు. అయితే ఇంకా జాప్యం చేయడం సరికాదని అనుకున్నా. ఆ ఉద్దేశంతో మా అబ్బాయిని తీసుకొచ్చి లాయర్ల ద్వారా విచారణ కోసం అప్పగించాను. న్యాయ వ్యవస్థపై సంపూర్ణమైన నమ్మకం ఉంది. సోమవారం నాడు కోర్టు ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నప్పటికీ.. న్యాయ వ్యవస్థపై ఉన్న గౌరవంతో ఇంకా ఆలస్యం కావొద్దని విచారణకు అప్పగించా' అని తెలిపారు. అయితే పోలీసుల కథనం మరోలా ఉంది. నార్సింగ్ పోలీస్ అకాడమీ సమీపంలో భగీరథను అదుపులోకి తీసుకున్నామని చెబుతున్నారు. అక్కడి నుంచి అతడిని పేటబషీరాబాద్ స్టేషన్‌కు తరలించామని డిసిపి రమేశ్ రెడ్డి వెల్లడించారు.



## నిజామాబాద్ జిల్లాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు

హైదరాబాద్,మే16(ప్రజాజ్యోతి): ఈ నెల 26న నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవుల మీదుగా కేరళ తీరాన్ని తాకుతాయని, అక్కడి నుంచి నాలుగైదు రోజుల్లో తెలంగాణలో ప్రవేశిస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# రాబర్ట్ వాద్రాకు ఢిల్లీ కోర్టులో ఊరట

న్యూఢిల్లీ,మే16(ప్రజాజ్యోతి): షికోపూర్ భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ప్రముఖ వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఊరట లభించింది. ఈ కేసు విచారణలో భాగంగా కోర్టు ఆయనకు ఒక ష్యూరిటీతో బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా రాబర్ట్ వాద్రా మీడియాతో మాట్లాడుతూ దేశ న్యాయ వ్యవస్థపై తనకు పూర్తి నమ్మకం ఉందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తీరుపై వాద్రా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'ఈడీ స్వతంత్రంగా పనిచేయడం లేదు. ఆ సంస్థను కేంద్ర ప్రభుత్వమే వెనుక ఉండి నడిపిస్తోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకే అది ముందుకు సాగుతోంది. ఈడీ వైపు నుంచి జరుగుతున్నది ఎంతమాత్రం న్యాయం కాదు. కేసు దర్యాప్తునకు నేను ఎప్పుడూ సహకరిస్తూనే ఉంటా. నేను ఎక్కడికీ పారిపోలేదు, ఇక్కడే ఉన్నాను. నా వద్ద దాచడానికి ఏమీ లేదు. దర్యాప్తు సంస్థలు అడిగే అన్ని ప్రశ్నలకూ సమాధానమిచ్చేందుకు సిద్ధంగా ఉన్నా. ఎలాంటి పరిస్థితులనైనా, చట్టపరమైన సవాళ్లనైనా ఎదుర్కొనే పూర్తి సామర్థ్యం నాకు ఉంది'.. అని రాబర్ట్ వాద్రా అన్నారు.

**SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF TELANGANA STATE LIMITED**

**TENDER NOTICE NO: 01/2026-27 OF DEE/OP/HABSIGUDA**

Sealed Tenders are invited from registered contractors for Tender **1. SP. No. 33/25-26 (General)** Additional DTR in Uppal Bagayath Section **2. SP. No. 01/26-27 (General)** Interlinking Boduppal Section of Uppal Sub Division in Habsiguda Division Habsiguda Circle under improvement works summer action plan 2025-26. The last date of sale of above tenders is **29.05.2026 up to 17:00 Hrs.** Further information can be obtained from the O/o the Divisional Engineer/OP/Habsiguda. **Contact Person: DEE/OP/Habsiguda: 8712471566, Email ID: dehabsiguda131@gmail.com**

Sd/-
**DEE/OP/HABSIGUDA**

R.O. No. : 2383-PP/CL/ADVT/2026-27, Date: 14-05-2026

# దుబాయి పోలీసుల అదుపులో గల్ఫ్ కార్మికుడు

- ఇండియాకు వెళ్లకుండా దుబాయి ఏర్ పోర్ట్‌లో నిలిపివేసిన ఇమ్మిగ్రేషన్ అధికారులు
- ప్రభుత్వం ఆదుకోవాలి మగ్గిడి తిరుపతి




**జన్నారం, మే 16 (ప్రజాజ్యోతి) :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాజారం గ్రామానికి చెందిన కట్టు తిరుపతిని ఇండియాకు వెళ్లకుండా దుబాయి ఏర్ పోర్ట్ ఇమ్మిగ్రేషన్ అధికారులు 'ఎగ్జిట్ క్లియరెన్స్' నిరాకరించి పోలీసులకు అప్పగించిన సంఘటన ఎప్రిల్ 12న జరిగింది. జీవనోపాధి కోసం జనవరి 10న దుబాయికి చేరుకున్న తిరుపతికి యాజమాన్యం జీతం ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టడంతో... కంపెనీ నుండి వెళ్ళిపోయి ఇతర చోట్ల పని కోసం ప్రయత్నించి విఫలమయ్యాడు. కాగా యజమాని అతన్ని పరారైన కార్మికుడు (ఖల్లివెల్లి)గా ప్రభుత్వం వద్ద నమోదు చేసినట్లు సమాచారం. ఇతని స్వగ్రామం ఎండపెల్లి మండలం చర్లపల్లి, కాగా అత్తవారి ఊరు రాజారంలో నివసిస్తున్నాడు. తిరుపతికి, ప్రభుత్వం పక్షాన న్యాయవాదిని సమకూర్చి 'న్యాయ సహాయం' (లీగల్ ఎయిడ్,) అందించి, విడుదల చేయించి స్వదేశానికి తెప్పించాలని అతని భార్య రజిత శుక్రవారం (15.05.2026) హైదరాబాద్ బేగంపేట లోని స్టేట్ లెవల్ 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ధర్మపురి ఎమ్మెల్యే, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల పేరిట వినతిపత్రం సమర్పించారు. ఆయనపై ఏవో ఆరోపణలు మోపి శిక్ష విధించే అవకాశం ఉందనే భయం ఉంది. కాబట్టి, ఆయన నిర్బంధానికి గల ఖచ్చితమైన కారణం, ఏవైనా కేసులు, ఆరోపణలు ఉన్నాయా అనే విషయాలను తెలుసుకొని చెప్పాలని ఆమె కోరారు.స్పందించిన 'సీఎం ప్రజావాణి' ఇంచార్జి, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి తగిన చర్యలు తీసుకోవాలని జిఏడి ఎన్నారై విభాగం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' హెల్ప్ డెస్క్ లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి, వాలంటీర్ ప్రీతి సువర్చల తదితరులు పాల్గొన్నారు. బాధితున్ని ప్రభుత్వం ఆదుకోవాలని గల్ఫ్ కార్మిక నాయకులు మగ్గిడి తిరుపతి, పెట్టం రమేష్‌లు కోరారు.

# అటవీ భూమిని ఆక్రమించిన వ్యక్తి అరెస్ట్



**జన్నారం, మే 16 (ప్రజాజ్యోతి) :** అటవీ భూమిని ఆక్రమించిన వ్యక్తిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది.కవ్వాల్ టైగర్ జోన్ జన్నారం డివిజన్ కవ్వాల్ కోర్ ఏరియా పరిధిలోని గడ్డం గూడ ప్రాంతంలోని అటవీ భూమిని ఆక్రమించిన కేసులో భూక్య బలిరాం ను మంచిర్యాల కోర్టులో హాజరు పరచగా న్యాయస్థానం ఆ వ్యక్తికి 14 రోజుల రిమాండ్ విధించిందని ఆయనను అదిలాబాద్ జిల్లా జైలుకు తరలించినట్లు ఇందన పెల్లి రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు.నిందితున్ని న్యాయమూర్తి గత అక్టోబర్ లో ఇచ్చిన ఉత్తర్వులు మేరకు శుక్రవారం తమ ఫారెస్ట్ సెక్షన్,బీట్ ఆఫీసర్లు కృష్ణారావు,రవినాయక్,బేస్ క్యాంపు ఉద్యోగి అదుపులోకి తీసుకొని మంచిర్యాల కోర్టులో హాజరు పరిచినట్లు ఆయన తెలిపారు.అటవీ సంపదను నాశనం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ఉద్యమ కారుల గుర్తింపుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

**– తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక సమావేశంలో తీర్మానాలు**



**మంచిర్యాల, మే 16 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ఉద్యమ కారుల గుర్తింపునకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత రెడ్డి కి తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక హృదయపూర్వక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేసింది. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఉద్యమ కారులు మాట్లాడుతూ, 2023 ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీ మేరకు రెండున్నర సంవత్సరాల తరువాతైనా ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం స్వాగతించదగ్గ నిర్ణయమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా పైరవీకారులకు అవకాశం ఇవ్వకుండా, నిజమైన తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి ఆదుకోవాలని ప్రభుత్వం, ప్రత్యేక కమిటీని కోరారు. తెలంగాణ ఉద్యమ ఫలితంగా ఏర్పడిన గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో ఉద్యమ కారులను పట్టించుకోలేదని, కనీస గుర్తింపు కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రజలు 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించి ఇంటికి పంపించారని సమావేశంలో పలువురు ఉద్యమ కారులు వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన తొలి దశ, మలి దశ ఉద్యమాల్లో అనేక మంది ప్రాణత్యాగాలు చేశారని, మరికొందరు శారీరక వైకల్యానికి గురయ్యారని, పలువురిపై కేసులు నమోదై జైలు జీవితం గడిపారని పేర్కొన్నారు. ఇంకా అనేక మంది ఉద్యమ కారులు ఆర్థికంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు కీలక తీర్మానాలు చేశారు. అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాలని, ఉద్యమ కారులను తెలంగాణ స్వతంత్ర సమరయోధులుగా గుర్తించి ప్రతి నెల రూ.50 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమ కారులకు ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయడంతో పాటు ఉచిత వైద్యం, విద్య అందించాలని కోరారు. అదేవిధంగా 250 గజాల ఇంటి స్థలం, ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం, ఐదు ఎకరాల భూమి కేటాయించాలని తీర్మానించారు. ఉద్యమ కారులకు బస్సులు, రైల్వేల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, సకల జనుల సమ్మెలో పాల్గొన్న సింగరేణి విశ్రాంత ఉద్యోగులను కూడా ఉద్యమ కారులుగా గుర్తించాలని, నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారి సేవలు, త్యాగాలను గౌరవించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం "జై తెలంగాణ", "తెలంగాణ అమర వీరులకు జోహార్లు" అంటూ నినాదాలు చేశారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు బూర్ల జ్ఞాని, కార్యదర్శి ఏ. రాజేశం, ఉద్యమ కారులు సిహెచ్. రామస్వామి, సత్యనారాయణ, కె. శంకరయ్య, డి. రామస్వామి, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

### ఖానాపూర్ నియోజకవర్గంలోని పలు మండల, టౌన్ అధ్యక్షుల జాబితాను ప్రకటించిన

# జిల్లా పార్టీ అధ్యక్షులు వెడమ బొజ్జు పటేల్



**ఖానాపూర్ మే 16(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలోని పలు మండల పట్టణ అధ్యక్షుల జాబితాను స్థానిక శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎడమ బొజ్జు పటేల్ నిర్మల్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కూచాడ శ్రీహరి రావు సమక్షంలో శనివారం ప్రకటించారు. ఖానాపూర్ మండల పార్టీ అధ్యక్షులుగా – జంగిలి శంకర్ ఖానాపూర్ టౌన్ అధ్యక్షులుగా – గొర్రె గంగాధర్ కడెం మండలం:– బొడ్డు గంగన్నకడెం టౌన్:– ఎండి వాజిద్

దస్తూరాబాద్ మండలం:– ఆర్ రమేష్ రావ్
పెంబి మండలం :– గుడిసె రమేష్
పెంబి టౌన్ :– గుగ్గిల భూమేష్
జన్నారం మండలం :– ఎ.నందు నాయక్
జన్నారం టౌన్ :– మంద రాజేష్లను ప్రకటించారు మేరకు టీపీసీసీ ఉత్తర్వులు జారీ చేసింది.

# ప్రజా శ్రేయస్సే నా సంకల్పం - ప్రజల వెంటే నా ప్రయాణం

- పదవి ఉన్నా లేకున్నా ప్రతిక్షణం, ప్రజల పక్షమై నిలిచిన నాయకుడు
- ప్రజాసేవకే ఈ నా జీవితం అంకితం అంటున్న శ్రీహరి
- పార్టీతో సంబంధం లేకుండా ప్రజల్లో నాయకుడి పై ఏ మాత్రం తగ్గని అభిమానం ,ఆదరణ
- జనం అంటే శ్రీహరి, శ్రీహరి అన్న అంటే జననేత అంటున్న అభిమానులు, కార్యకర్తలు
- ఎమ్మెల్యే స్థాయిని నుంచి ప్రజలకు పనులు, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నేను మీకు అండగా ఉంటాను అంటున్న శ్రీహరి రావు
- రాబోయే రోజుల్లో ముమ్మాటికి నిర్మల్ గడ్డపైన గెలిచేది శ్రీహరి రావు నాయకత్వమే అంటున్న అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు
- ఓ ఉద్యమ రథసారథి నీకు దండాలు అంటూ నేటికీ పల్లె పల్లెల్లో అడుగడుగునా నీరాజనాలు...




**మామడ మే 17 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ఉద్యమం ఎంతోమంది నాయకుల్ని తీర్చి దిద్దింది, కానీ తెలంగాణ ఉద్యమ ప్రారంభంలో, మలిదశ ఉద్యమం ప్రారంభంలో ఎంతోమంది నాయకులు దాన్ని భుజాన వేసుకొని మోయాల్సిన పరిస్థితులు ఏర్పడినాయి. అప్పటి ప్రభుత్వ ఒత్తిళ్లకు తెలంగాణ ఉద్యమాన్ని నడపాలంటే అదో కష్టతరమైనటువంటి పని, జై తెలంగాణ నినాదం చేయాలన్నా.... ఎంతో ఇబ్బంది పడాల్సినటువంటి సందర్భాలు, కానీ అలాంటి సన్నివేశాల్లో కూడా అలాంటి సందర్భాల్లో కూడా మరి దశ ఉద్యమాలలో కీలకంగా మారినటువంటి నాయకులు కొందరున్నారు. అటువంటి నాయకుల్లో కీలకమైనటువంటి వ్యక్తి "కూచాడి శ్రీహరి రావు" ఉద్యమ రథసారథి జీవితం: 1995లో ఎంపీపీగా ఎన్నికై, 2001 నుంచి ఐదు సంవత్సరాలుగా జెడ్ పిటిసి మెంబర్‌గా పని చేశారు.అంతకుముందు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా చేశారు. జిల్లా పరిషత్ కాంగ్రెస్ పక్ష నాయకుడిగా వ్యవహరించారు. "ఆ రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న రోజుల్లో సైతం చాలా తీవ్రంగా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఉద్యమాల్లో పోరాటం చేశారు.

**కేటీఆర్, కెసిఆర్‌ల కోరిక మేరకు :** ఆనాడు కేటీఆర్, కెసిఆర్ స్వయంగా నా ఇంటికి వచ్చి తెలంగాణ ఉద్యమం బలహీనంగా ఉంది, మీరు తెలంగాణ పార్టీలోకి రావాలని, పార్టీని బలోపేతం చేయాల్సి చేయాలన్నప్పుడు, అధికార పార్టీని వదిలి ఆనాడు బలవంతమైన ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిని వదిలి. అన్నింటిని వదిలేసి ఉద్యమంలోకి వచ్చారు. ఆ తరువాత ఉద్యమ రథసారథిగా పనిచేశారు. ఆ రోజుల్లో ప్రతి పల్లె పల్లెకు ఉద్యమ పల్లకిని మోసిండు, ఉమ్మడి అదిలాబాద్ నర నరన ఉద్యమ స్ఫూర్తిని నింపి, తెలంగాణ పోరుకు ప్రాణం పోసిండు.

**ప్రజల్లో పెద్దన్నగా :** పోరు జెండాను గుండెలకు అద్ది, జనం గుండెలను కదిలించిన ఉద్యమ నేత నీకు ఎల్లవేళలా సలాం అంటున్నారు. ప్రజల కోసమే ప్రజల మనిషై ప్రజల మధ్యన ఉంటాడు, సాయం అడిగిన పేద ప్రజలకు అండదండగా ఉంటాడు, నిలబడతాడు, నమ్మిన మా అందరికీ పెద్దన్న "అతడే" అంటున్నా జనాలు, అభిమానులు, కార్యకర్తలు.

**కాంగ్రెస్ పార్టీలో చేరిక:** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో నిర్మల్ జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడు శ్రీహరి రావు కాంగ్రెస్ పార్టీలో 2023 జూన్ 14న హైదరాబాద్ లోని గాంధీభవన్ లో అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఆనాడు శ్రీహరిరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

**నియోజకవర్గ ఇన్‌చార్జి :** శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరిన అతికొద్ది సమయంలోనే ఆయనను పార్టీ గుర్తించి నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పజెప్పారు. ఆ రోజు నుంచి బాధ్యతలను నిర్వహిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్నారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అనుబంధం:** కాంగ్రెస్ ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి మద్దతుగా శ్రీహరి రావు నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ, నిర్మల్ ప్రజలకు ఎమ్మెల్యే స్థాయిని మించి ప్రజల కొరకు పని చేస్తున్న నాయకుడిగా, ప్రజలనేతగా ప్రజల గుండెల్లో చెదరని ముద్రను వేసుకుంటున్న పీపుల్ స్టార్ .... మచ్చలేని చంద్రుడు మా అందరి బాంధవుడు కూచాడి శ్రీహరి రావుకి ప్రజలు నేటికి పల్లె పల్లెల్లో అడుగడుగునా నీరాజనాలు పలుకుతున్నారు.

# పలు కేజీబీవి పాఠశాలల్లో ఎంపీ గెడం నగేష్‌తో కలిసి పని అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్




### విద్య అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి

**ఖానాపూర్ మే 16 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలో పెంబి,దస్తూరాబాద్,ఖానాపూర్ మండలాల్లో పలు కేజీబీవి పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గెడం నగేష్ తో కలిసి భూమి పూజ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు, త్వరితగతిన నాణ్యతతో పనులు పూర్తి చెయ్యాలని త్వరలోనే ప్రారంభోత్సవ కార్యక్రమల ఏర్పాటు చెయ్యాలని పాఠశాల సిబ్బందికి, గుత్తేదారుకు సూచించారు.నాణ్యతతో త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. దస్తూరాబాద్ లో అదనపు తరగతి గదులను ప్రారంభించారు. పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యేని సన్మానించి అదనపు గదులు మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. చదువుతోనే ఉన్నత స్థాయికి చేరుకోగలం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ కేజీబీ సంబంధిత అధికారులు ప్రధానోపాధ్యాయులు సిబ్బందితోపాటు స్థానిక సర్పంచులు వార్డ్ సభ్యులు,మున్సి పల్ కౌన్సిలర్లు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు మాజీ న్యాయమూర్తి, హెచ్ఆర్సీ మాజీ చైర్మన్ చంద్రయ్య మృతి




### దళిత సంఘాల ఆధ్వర్యంలో నివాళులు

**జన్నారం, మే 16 (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి హైకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలంగాణ మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ గుండా చంద్రయ్య(72) హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో శనివారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడు.ఆయన జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించారు.కష్టపడి చదివి హైదరాబాదులో న్యాయ శాస్త్రంలో పట్టా పొంది, హైకోర్టు లాయరుగా ప్రస్తానాన్ని ప్రారంభించి, అంచెలంచెలుగా ఎదుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో హైకోర్టు న్యాయమూర్తిగా, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్ర తొలి హెచ్ఆర్సీ చైర్మనుగా నియామకమై పలు కీలక తీర్పులు ఇచ్చారు. వివిధ శాఖలకు స్టాండింగ్ కౌన్సిల్‌గా హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యుడిగా ప్రభుత్వా న్యాయవాదిగా వారు న్యాయ రంగంలో విశేష సేవలు అందించారు.భార్య స్వరూప 2012లో చనిపోగా, కూతురు లావణ్య,కుమారుడు ప్రశాంత్‌లు ఉన్నారు. వీరిద్దరికి వివాహమైంది. కొడుకు అమెరికాలో స్థిరపడ్డారు. ఆయన అంత్యక్రియలు హైదరాబాద్ లోనే నిర్వహించనున్నట్లు బంధువులు,గ్రామస్తులు తెలిపారు.

**దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళులు :** ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తి తెలంగాణ తొలి మానవ హక్కుల కమిషన్ చైర్మన్, జస్టిస్ చంద్రయ్యకు దళిత సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘన నివాళులర్పించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. వారి మరణం న్యాయవ్యవస్థకు తీరనిలోటని, ఆయన ఎంతోమందికి సహాయ సహకారాలు అందించాడని, పేదరికంలో పుట్టి ఉన్నత స్థాయికి ఎదిగిన ఆయన దళిత సంఘాలకే గర్వకారణం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జన్నారం మండల మాల మహానాడు అధ్యక్షులు దాముక కరుణాకర్, సంజీవ్,బుచ్చన్న, శ్రావణ్ ,గంగాధర్, విజయ్, ఇసాక్, వెంకట్ ,పిట్ట రాజారావు, దేవయ్య, ప్రభుదాస్, టి సంజీవ్, గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య పరులకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

### 2 లక్షల ఎల్ఓసి అందజేత ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్



**ఖానాపూర్, మే 16 (ప్రజా జ్యోతి) :** ప్రజా ఆరోగ్యాలను కాపాడేందుకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అనారోగ్యంతో బాధపడుతూ ఖానాపూర్ మండలం బాదన్‌కుర్తి గ్రామానికి చెందిన అలిశెట్టి రమేష్‌కు నిమ్స్ ఆసుపత్రిలో అత్యవసర శస్త్ర చికిత్స నిమిత్తం రూ.2 లక్షల ఎల్.ఓ.సిని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శనివారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అవసరమైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ద్వారా అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు రాజూరా సత్యం, మార్కెట్ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్,ఖానాపూర్ కాంగ్రెస్ పార్ట్ మండల ప్రెసిడెంట్ జంగిలి శంకర్ సర్పంచుల ఫోరం ప్రెసిడెంట్ రాజు నాయక్ కార్యదర్శి పోలంపల్లి సచిన్ కుమార్ బాదన్‌కుర్తి మాజీ ఎంపీటీసీ గుడాల రాజన్న,బాశెట్టి శివ తదితరులు పాల్గొన్నారు. రెండు లక్షల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ సదుపాయం కల్పించిన ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సోనాలలో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన తహసిల్దార్



**సోనాల మే 16 (ప్రజాజ్యోతి) :** సోనాల మండల కేంద్రంలో శనివారం సమగ్ర తెలంగాణ గృహాల గణన కార్యక్రమంలో భాగంగా సోనాల తహసిల్దార్ మల్లేష్ సమగ్ర కుటుంబ సర్వేన పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటుచేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుల బృందం, గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు సేకరిస్తున్నారు. శనివారం మండల కేంద్రంలో పర్యటించిన సర్వే బృందం, ప్రతి ఇంటి వివరాలను నమోదు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీనివాస్, ఏన్యూమరేటర్ అనూష పాల్గొన్నారు.

# ఖానాపూర్ నియోజకవర్గ కేంద్ర

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా జంగిలి శంకర్



**ఖానాపూర్ మే 16 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజక వర్గ కేంద్ర మండల పార్టీ అధ్యక్షులుగా సుర్జాపూర్ గ్రామా నికి చెందిన జంగిలి శంకర్‌ను అధిష్టానంనియమించింది గత అనేక సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్న శంకర్ గతంలో ఉప సర్పంచ్‌గా ఎంపిటిసిగా పనిచేశారు మొదటినుంచి అనుకున్నట్టుగానే శంకర్ కే మండల పార్టీ అధ్యక్ష పదవి లభించడం పట్ల పలువురు కాంగ్రెస్ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు.

# కాలనీలోకరెంట్ స్తంభాల ఏర్పాటు




**బోథ్, మే 17 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని 10 వ వార్డులో ఎన్నో ఏళ్ల నుండి కరెంటు స్థంబాలు లేక కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు. దీంతో విషయాన్ని కరెంట్ అధికారుల దృష్టికి వార్డు మెంబర్ కట్ట భూమేష్ తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన అధికారులు కట్ట భూమేష్ సహకారంతో కాలనీలో కరెంటు స్థంబాలు ఏర్పాటు చేశారు. కాలనీవాసులు హర్షాన్ని వ్యక్తం చేయడంతో పాటుగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ శ్రావణ్ కుమార్ లైన్ మెన్, రమేష్, సిబ్బంది శ్రీధర్.రాజు, షేఫీ,అజర్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్నను వెంటనే కొనుగోలు చేయాలని ధర్నా



**జన్నారం, మే 16 (ప్రజాజ్యోతి) :** మొక్కజొన్న పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ జన్నారం మండలంలోని రోటి గూడ గ్రామానికి చెందిన రైతులు శనివారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. రోటి గూడ లోని కొనుగోలు కేంద్రం వద్ద మక్కాలను పోసి నెల రోజులు గడుస్తున్నా అధికారులు కొనుగోలు చేయడం లేదని రైతుల ఆరోపించారు. ఇప్పటికైనా వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్‌ను స్వయంగా కలిసి విన్నవించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం రవాణా వేగవంతం చేయాలి

- కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు అందుబాటులో ఉంచాలి
- అదనపు కలెక్టర్ వినోద్ కుమార్

వనపర్తి ప్రతినిధి, మే 16 (ప్రజాజ్యోతి):
జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైనన్ని లారీలను అందుబాటులో ఉంచి, ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన




మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని సూచించారు. అవసరమైతే సిమెంట్, ఇసుక లారీలను కూడా వినియోగించాలని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లకు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వలు పెరగకుండా రవాణా వేగవంతం చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మిల్లుల వద్ద అన్‌లోడింగ్ సమస్యలు ఉంటే పోలీస్ శాఖ సమన్వయంతో పరిష్కరిస్తామని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన మిల్లులకు మాత్రమే తరలించాలని, రైతుల ఖాతాల్లో నగదు త్వరగా జమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, జిల్లా మేనేజర్ ఆంజనేయులు, రవాణా శాఖ అధికారి మానస, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కళారంగాల్లోనూ విద్యార్థులు రాణించాలి:కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మే 16(ప్రజా జ్యోతి ప్రతినిధి):
విద్యార్థులు చదువుతో పాటు కళారంగాల్లోనూ ప్రతిభ చాటాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్‌లో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో శనివారం ఆర్ట్, క్రాఫ్ట్,కల్చరల్ డే కార్యక్రమాలను ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్




మాట్లాడుతూ,ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఏ రంగంలో రాణించాలన్నా సృజనాత్మకతను అలవర్చుకోవాలని,నూతన ఆవిష్కరణలకు కృషి చేయాలని సూచించారు.విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు తయారు చేసిన ఆర్ట్, క్రాఫ్ట్ వస్తువులు అలంకరణకు,కానుకలుగా వినియోగించవచ్చని తెలిపారు.విద్యార్థులు నృత్య, నాటక ప్రదర్శనల ద్వారా పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వివిధ కళారంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు,ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ బహుమతులు,ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఈవో విజయలక్ష్మి ,సెక్టోరియల్ అధికారులు మైఖేల్,ప్రసాద్,జ్యోతి,కర్రెప్ప,వివిధ మండలాల విద్యాధికారులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్, మే 16 ( ప్రజా జ్యోతి బ్యూరో )
2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి కార్పొరేట్ ఇంటర్ కళాశాలల్లో ప్రవేశాల కోసం ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగ విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి డి. సునీత ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 400 మార్కులకు పైగా సాధించిన అర్హత గల విద్యార్థులు మే 20 నుంచి జూన్ 5 వరకు ఆన్‌లైన్‌లో ఈ-పాస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన విద్యార్థుల వివరాలను జూన్ 10న ఈ-పాస్ వెబ్‌సైట్‌లో ప్రచురిస్తామని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

# విపత్తుల మాక్‌డ్రిల్ విజయవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశం

వనపర్తి ప్రతినిధి, మే 16 (ప్రజాజ్యోతి):
విపత్తులు సంభవించిన సమయంలో ప్రజలను రక్షించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించేందుకు మే 18న నిర్వహించనున్న మాక్‌డ్రిల్‌ను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాక్‌డ్రిల్ ఏర్పాట్లపై ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రకృతి వైపరీత్యాలు లేదా అత్యవసర పరిస్థితుల సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, స్పందనా విధానాలపై ఈ మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం ఏడు ప్రాంతాలను మాక్‌డ్రిల్ నిర్వహణకు గుర్తించినట్లు వెల్లడించారు. చిన్నంబావి మండలంలోని గడ్డ బస్వాపూర్ గ్రామం, అమర్చింత మండలంలోని జూరాల ప్రాజెక్ట్ ఎడమ కాలువ, మదనపూర్ మండలంలోని శంకరంపేట వాగు, వనపర్తిలోని భగీరథ కాలనీ, నల్లచెరువు, మర్రికుంట, ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతాల్లో మాక్‌డ్రిల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పూర్తి స్థాయి ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. మే 18 ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమయ్యే మాక్‌డ్రిల్‌కు అవసరమైన పరికరాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఇటువంటి మాక్‌డ్రిల్స్ విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించడంలో ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సమావేశంలో డి సెక్షన్ సూపరింటెండెంట్ మదన్, డివైఎస్‌వో సుధీర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.




# మిషన్ మోడ్‌లో ధాన్యం సేకరణ

- దొడ్డు రకం ధాన్యం బాయిల్డ్ మిల్లర్లు దిగుమతి చేసుకోవాలి
- అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ ఆదేశం

మహబూబ్‌నగర్, మే 16
( ప్రజా జ్యోతి బ్యూరో ) :
జిల్లాలో ధాన్యం సేకరణను మిషన్ మోడ్‌లో వేగవంతంగా పూర్తి చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ అధికారులను, రైస్ మిల్లర్లను ఆదేశించారు. ముఖ్యంగా బాయిల్డ్ రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన దొడ్డు రకం ధాన్యాన్ని మిల్లింగ్ సామర్థ్యానికి అనుగుణంగా జాప్యం లేకుండా దిగుమతి చేసుకోవాలని సూచించారు. శని వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎన్ఐసీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని బాయిల్డ్ రైస్ మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ డీటీలు, లారీ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లతో ధాన్యం సేకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో ధాన్యం సేకరణ పీక్ దశలో కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మిషన్ మోడ్‌లో ధాన్యం సేకరణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో మే నెలాఖరు నాటికి సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. జిల్లాలో మొత్తం 75 రైస్ మిల్లర్లు ధాన్యం సేకరణలో పాల్గొంటున్నారని, అందులో 60 రా రైస్ మిల్లర్లు, 15 బాయిల్డ్ రైస్ మిల్లర్లు ఉన్నారని వివరించారు.




బాయిల్డ్ మిల్లర్లు మిల్లింగ్ సామర్థ్యానికి అనుగుణంగా దొడ్డు రకం ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. మిల్లుల వద్ద హమాలీల సంఖ్య పెంచుకోవడం ద్వారా అన్‌లోడింగ్
ప్రక్రియ వేగంగా పూర్తవుతుందని తెలిపారు. లారీ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు అధికంగా ధాన్యం వచ్చిన కొనుగోలు కేంద్రాలకు తగిన సంఖ్యలో లారీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం రవాణాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాన్స్‌పోర్ట్, పోలీస్ శాఖల సమన్వయంతో రోడ్లపై లారీలు, ట్రాక్టర్ల రాకపోకలకు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ట్రాన్స్‌పోర్ట్ శాఖ ఏర్పాటు చేసిన లారీలను ప్రత్యేక వరుసలో నిలిపి ధాన్యం అన్‌లోడింగ్ చేపట్టాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ డీటీలు మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల సంస్థ డీఎం రవి నాయక్, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణాపై కట్టుదిట్టమైన తనిఖీలు

- చెక్‌పోస్టుల వద్ద 24 గంటల అప్రమత్తత అవసరం
- అదనపు ఎస్పీ రాజేష్ మీనా

వనపర్తి, మే 16 (ప్రజాజ్యోతి):
వనపర్తి జిల్లా నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ పశువుల అక్రమ రవాణా జరగకుండా పోలీసు







అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా అదనపు ఎస్పీ రాజేష్ మీనా, ఐపీఎస్ ఆదేశించారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. శనివారం పెబ్బేరు పట్టణంలో ప్రతి వారం నిర్వహించే పశువుల సంతను అదనపు ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం జాతీయ రహదారి సమీపంలోని పోలీస్ చెక్‌పోస్టును పరిశీలించి భద్రతా ఏర్పాట్లు, విధుల నిర్వహణ తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల రవాణా చేసే వ్యక్తుల వద్ద వెటర్నరీ అధికారుల అనుమతి పత్రాలు తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా పశువులను తరలించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెక్‌పోస్టుల్లో
విధులు నిర్వహించే సిబ్బంది షిఫ్టుల వారీగా అప్రమత్తంగా ఉండాలని, విధుల్లో అలసత్వం ప్రదర్శించరాదని హెచ్చరించారు. తనిఖీ చేసిన ప్రతి వాహనం వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. చెక్‌పోస్ట్ విధుల్లో ఉన్న సిబ్బందికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ప్రజల సహకారంతోనే పశువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టగలమని, అనుమానాస్పద వాహనాలు లేదా అక్రమ రవాణా సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అదనపు ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట సీఐ రాంబాబు, పెబ్బేరు ఎస్సై వెంకటేష్ గౌడ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# షెడ్యూల్ ప్రకారం ఓటరు జాబితా తయారీ పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల మే 16(ప్రజా జ్యోతి ప్రతినిధి):
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు సంబంధించి మ్యాపింగ్ ప్రక్రియను పూర్తిచేసి,ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం తుది ఓటరు జాబితాను సిద్ధం చేయాల్సి



ఉందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.శనివారం హైదరాబాద్ నుంచి ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్‌పై సమీక్షించారు.ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో 76.54 శాతం మ్యాపింగ్ పూర్తయిందన్నారు.గద్వాల పురపాలికలో 52.99 శాతం మాత్రమే పూర్తవడంతో పనితీరును మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.గద్వాల మున్సిపాలిటీలో వార్డుల వారీగా సూపర్వైజర్లు,బీఎల్‌వోలు,వార్డ్ అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని సూచించారు.బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకంపై ఈ నెల 19న రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురించాల్సి ఉన్నందున,జూన్ 15 నుంచి 24వ,తేదీ వరకు పూర్తికాని మ్యాపింగ్ పనులను పూర్తి చేయాలని చెప్పారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలు,అవసరమైన పత్రాలను సేకరించాలని ఆదేశించారు.అలాగే జూలై 24లోగా పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ పూర్తి చేసి,జూలై 31న డ్రాఫ్ట్ ఎలక్టోరల్ జాబితాను ప్రచురించాలని తెలిపారు.జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలను స్వీకరించి,సెప్టెంబర్ 28లోగా వాటి పరిష్కారం పూర్తి చేసి అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు.కలెక్టరేట్‌తో పాటు ఆర్డీవో కార్యాలయంలో ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు,సీ సెక్షన్ పర్యవేక్షకులు మంజుల,గద్వాల తహసిల్దార్ హరికృష్ణ,మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు కళలు, క్రీడల్లోనూ రాణించాలి

- అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్

వనపర్తి, మే 16 (ప్రజాజ్యోతి):
విద్యార్థులు చదువుతో పాటు కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడల్లో పాల్గొని ప్రతిభ చాటాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్ ఖీమ్య నాయక్ సూచించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వసంతోత్సవాల్లో శనివారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ





ఆధ్వర్యంలో కళలు, హస్తకళలు, సాంస్కృతిక దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన బోధన అందుతున్నాయని తెలిపారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి చిన్నారి బడిబాటలో చేరేలా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన చిత్రకళలు, హస్తకళల ప్రదర్శనను పరిశీలించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. పీఎంశ్రీ, ఇతర ప్రభుత్వ పాఠశాలలు, బాలభవన్ విద్యార్థుల కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ ఘని, ఎంఈఓలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధం


నారాయణపేట ప్రతినిధి మే 16 ప్రజా జ్యోతి
భవిష్యత్తు లో వచ్చే ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం కార్యాచరణ ను సిద్ధం చేసుకున్నట్లు జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక తెలిపారు. పర్యావరణ విపత్తులను ఎలా ఎదుర్కోవాలి? ఎలా సన్నద్ధం కావాలని శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని మక్తల్ నియోజక వర్గం కృష్ణానది లో ప్రవాహం పెరిగి వరదలు, వరద ఉధృతి వచ్చే ప్రమాదం ఉంటుందని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, భవిష్యత్తు లో ప్రమాదాలు సంభవిస్తే ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఆయా ప్రభుత్వ శాఖలు ఏ విధంగా స్పందించాలి?. తీసుకోవాల్సిన ముందస్తు కార్యాచరణ ఏమిటి అన్నదానిపై చర్చించారు. సమావేశంలో రూపొందించుకున్న కార్య చరణతో ఈ నెల 18 న ఉదయం 8 గంటల నుంచి జిల్లాలోని ఎంపిక చేసిన 7 ప్రాంతాల్లో మాక్ డ్రిల్ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మాక్ డ్రిల్ కు ఎలా సిద్ధం కావాలి, డ్రిల్ లో ఏం చేయాలి అనే విషయాలపై కలెక్టర్ అధికారులకు తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. సోమవారం ఉదయం మాక్ డ్రిల్ చేసేందుకు జిల్లాలోని నదీ పరివాహక ప్రాంతమైన హిందూపూర్, వాసు నగర్ లో 5 ప్రాంతాలతో పాటు మక్తల్ నియోజక వర్గ కేంద్రంలోని ఎల్లమ్మ కుంట కాలనీ, మక్తల్ ఏరియా ఆసుపత్రి ని ఎంపిక చేసినట్లు ఆమె వెల్లడించారు.




అంతేకాకుండా జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్, మక్తల్ రిలీఫ్ క్యాంప్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు కలెక్టర్ కృష్ణా నదిలో ఎన్ని క్యూసెక్కుల నీళ్ళు వస్తే వరద ఉధృతి పెరుగుతుందని? వరద సమాచారం వచ్చిన వెంటనే తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. 7లక్షల క్యూసెక్కుల నీళ్ళు ఎగువన ఉన్న నారాయణ పూర్ నుంచి వస్తే మూడు గంటలలోపు కృష్ణా నదికి వరద ఉధృతి పెరుగుతుందని, నదీ పరివాహక ప్రాంతాలు జల మయం అయ్యో ప్రమాదం ఉందని కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఎస్. డీ. సీ రాజేందర్ గౌడ్, ఎఫ్ ఆర్ వో సురేష్ రెడ్డి, ఏవో శ్రీధర్, ఆర్డీవో మేఘా గాంధీ, సీపీఓ ఖాఫా వాహన్, పశు సంవర్ధక శాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి, సీఐ శివ శంకర్, కలెక్టరేట్ అధికారిని కల్యాణి, సంబంధిత అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా వేగంగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి : కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, మే 16 ( ప్రజా జ్యోతి బ్యూరో )
జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. శనివారం భూత్పూర్ మండలంలోని పోతులమడుగు ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం, మూసాపేట మండలంలోని కోమిరెడ్డిపల్లి కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు. అనంతరం తాటికొండ గ్రామంలోని నరహరి పారాబాయిల్డ్ రైస్ మిల్లును సందర్శించి లారీల నుంచి వరి బస్తాల అన్‌లోడింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు.
పోతులమడుగు గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడిన కలెక్టర్, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొనుగోళ్లు ఐకేపీ సభ్యుల ద్వారానే జరుగుతున్నాయా లేక బయటి వ్యక్తుల ప్రమేయం ఉందా అని ఆరా తీశారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో వీఓఏ తప్పనిసరిగా



అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, నీడ కోసం టెంట్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. వరి కొనుగోలు అనంతరం వెంటనే రైతులకు కొనుగోలు పత్రాలు జారీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులు గన్నీ సంచులు, వరి రవాణాకు మరిన్ని లారీలు అవసరమని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్, సంబంధిత అధికారులను వెంటనే వాటిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతరం కోమిరెడ్డిపల్లి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, వరి సకాలంలో కొనుగోలు అవుతోందా, రైతుల ఖాతాల్లో డబ్బులు ఎన్ని రోజుల్లో జమ అవుతున్నాయో తెలుసుకున్నారు. వరి శుభ్రపరిచే విధానంతో పాటు తేమ శాతాన్ని కూడా పరిశీలించారు.
కొనుగోలు కేంద్రాల్లో ఎక్కువ మంది హమాలీలను అందుబాటులో ఉంచాలని, తగిన సంఖ్యలో గన్నీ బస్తాలు, లారీలు ఏర్పాటు చేసి లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రహదారుల వెంట ఉన్న వరి కుప్పలను ముందుగా కొనుగోలు చేసి ఐదు నుంచి ఆరు రోజుల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అకాల వర్షాల నేపథ్యంలో వరిని రక్షించేందుకు తగినన్ని టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు. రైతులు కూడా వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదనంగా ఆరు వేల గన్నీ సంచులను వెంటనే అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తరువాత తాటికొండ గ్రామంలోని నరహరి పారా బాయిల్డ్ రైస్ మిల్లును సందర్శించిన కలెక్టర్, అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించి మరిన్ని హమాలీలు, లారీలు ఏర్పాటు చేయాలని మిల్లర్లకు సూచించారు. ట్రక్ షీట్లను ఓపీఎంఎస్ యాప్‌లో వెంటనే అప్‌లోడ్ చేసి క్లియర్ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మిల్లులో పనిచేస్తున్న హమాలీలతో మాట్లాడి వారి సంక్షేమ పరిస్థితులను కూడా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, పౌర సరఫరాల సంస్థ డీఎం రవి నాయక్, భూత్పూర్, మూసాపేట తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18న వరదల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీఓ వెంకటేష్





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా కేంద్రంలో ఈ నెల 18వ తేదీ సోమవారం నిర్వహించనున్న వరదల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ ఏర్పాట్లను శనివారం ములుగు ఆర్డీఓ వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా వివేకానంద కాలనీ,కృష్ణ కాలనీ,పాల్సాబ్ పల్లి,ములుగు ప్రాంతాల్లో చేపట్టనున్న వాస్తవిక వరద మాక్ డ్రిల్‌కు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వెంకటేష్ మాట్లాడుతూ..మాక్ డ్రిల్ నిర్వహణకు అన్నిఏర్పాట్లు పూర్తిచేసి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నాగరాజు,సిపిఓ ప్రకాష్,జిల్లా నీటిపారుదల శాఖ సిఈ అప్పలనాయుడు, డిఎంహెచ్ఓ గోపాల్ రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి సాల్మన్ రాజు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకం

- వర్షాభావ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు
- వర్షాకాలానికి ముందే నాలా పూడికతీత పనులు పూర్తి
- అభివృద్ధి పనులను పరిశీలించిన నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హనుమకొండ మే 16 (ప్రజాజ్యోతి) :** నియోజకవర్గ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ ఈ సి ప్రధాన రహదారి వెంట నిర్మించనున్న కల్వర్ట్, సైడ్ డ్రైనేజీ పనులు, రాజాజీనగర్ నాలా బ్రిడ్జి పూడికతీత పనులను ఎమ్మెల్యే, కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. అలాగే ట్రాఫిక్ అంతరాయం లేకుండా అశోక్ జంక్షన్ నుంచి బుద్ధభవన్ మీదుగా కాకతీయ యూనివర్సిటీ వరకు రోడ్డు పరిస్థితులను క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వేగంగా విస్తరిస్తున్న నగర అవసరాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వర్షాకాలంలో వరద ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, తక్షణమే పనులు ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధంయు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా నాలాల పూడికతీత పనులను వచ్చే పది రోజుల్లో పూర్తి చేసి వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. అశోక్ జంక్షన్ నుంచి కే యు రోడ్డు వరకు ప్రజా రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరచాలని,ఆర్టీసీ బస్సులు సులభంగా రాకపోకలు సాగించేలా బస్ స్టాండ్ నుంచి కాంగ్రెస్ భవన్ రోడ్డు మీదుగా కే యు రోడ్డుకు అనుసంధానం చేసే ప్రతిపాదనలను పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ నగరంలోని ముంపు ప్రాంతాలను వరద ప్రభావం నుంచి రక్షించేందుకు ప్రభుత్వం వేగవంతమైన చర్యలు చేపడుతోందన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, అవసరమైతే నష్టపోయే వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రోడ్డు విస్తరణ పనులను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టి ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించడం లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే అంబేద్కర్ జంక్షన్ నుంచి వడ్డేపల్లి చర్చి వరకు రోడ్డు విస్తరణ, సైడ్ డ్రైనేజీ నిర్మాణం, జంక్షన్ల సుందరీకరణ పనుల కోసం సుమారు రూ.24 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. అతి త్వరలో శంకుస్థాపన చేసి పనులను ప్రారంభిస్తామని వెల్లడించారు. నగర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని, జరుగుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే నాయిని పిలుపునిచ్చారు. మాస్టర్ ప్లాన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రణాళికల ప్రకారమే అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం, రాజకీయ స్వలాభాల కారణంగా వరదలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయని, భవిష్యత్తులో అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారాల దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జీడబ్ల్యూఎంసీ ఈఈ రవికుమార్, డీఈ సారంగపాణి, డీఈ గోపి, సీఎంహెచ్వో డాక్టర్ రాజారెడ్డి, ఎమ్ హెచ్ ఓ రాజేష్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ కార్యకర్తకు ఆర్థిక సహాయం

ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మే 16 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలం ఊకల్ గ్రామం బీల్ నాయక్ తండా లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బోడ సంతోష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకుఇంటి వద్ద పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ఆర్థిక సహాయం అంద చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గజావెల్లి ప్రసాద్, శివకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఆత్మగౌరవం జీవో నెంబర్ 679 జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఉద్యమకారులు

- ఉద్యమకారులకు భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం - కెసిఆర్ పాలనలో తగాపడ్డ ఉద్యమకారులు



**నర్సంపేట మే 16 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ఉద్యమకారుల సేవలను అధికారికంగా గుర్తించుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కె కేశవరావు నేతృత్వంలో ప్రత్యేక కమిటీని నియమించడం ఈ మేరకు జీవో నెంబర్ 679 జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి తెలంగాణ ఉద్యమ నేత,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దండెం రతన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ లు ఒక పత్రిక ప్రకటనలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల దశాబ్దాల పోరాటాల ఆకాంక్షలను,తెలంగాణ అమరవీరుల స్వప్నం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సకారం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని కొనియాడారు. నాటి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ అమరవీరుల ఆశయాలను తుంగలోతొక్కి,కుటుంబ పాలనతో అవినీతి సొమ్ములో అందలమెక్కి,తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం, గుర్తింపు లేకుండా తీరని అన్యాయం చేశారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం 1400 మంది విద్యార్థులు,యువకులు అమరులైతే అమరవీరుల కుటుంబాలను అడపదడపా ఆదుకొని చేతులు దులుపుకున్న ఉద్యమద్రోహి కెసిఆర్ అని వారు దుయ్యబట్టారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో ఉద్యమకారులను అధికారికంగా గుర్తించుటకు ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే కేశవరావు చైర్మన్‌గా సభ్యులుగా మంత్రి పొన్నం ప్రభాకర్,ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం,ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్ రాములు నాయక్,మోతే శోభన్ రెడ్డి లను నియమించడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు సూచిక అని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కొందరు ప్రాణ త్యాగం చేయగా,మరికొందరు ఆత్మ బలిదానం చేసుకోని బ్రతికి ఉన్న వీరులుగా శారీరక వైకల్యానికి గురి అయ్యారు,పలువురిపై కేసులు నమోదై జైలు జీవితం గడిపిన నేపథ్యం లో వారి సేవలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించుటకు జీవో నెంబర్ 769 జారీ చేయడంతో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవం నిలదొక్కుకుంటుందని, ఉద్యమకారుల గుర్తింపు పై స్పష్టమైన ప్రమాణాలను, రూపొందించడం కోసం అధికారుల సలహాలు, సమావేశాలతో పాటు కింది స్థాయి వ్యక్తుల సలహాలను కూడా కమిటీ తీసుకుంటుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకత చాటుకుందని, కాంగ్రెస్ పాలన ప్రజా పాలన అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఏర్పాటు పట్ల హర్షం

వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



**వర్ధన్నపేట, మే 16, ప్రజాజ్యోతి :** తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీని ఏర్పాటు చేయడంపై వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం వర్ధన్నపేటలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన అనేది శ్రీకాంతచారి, యాదయ్య, ఇషాన్ రెడ్డి, పోలీస్ కిష్టయ్య వంటి అమరవీరుల త్యాగాలు, సకల జనుల ఉద్యమాల ఫలితమని పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తీసుకున్న సాహసోపేత నిర్ణయం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందన్నారు. తెలంగాణ ఏర్పాటుకు అనంతరం రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోలేదని విమర్శించారు. ఉద్యమకారుల త్యాగాలను విస్మరించి, మొత్తం క్రెడిట్‌ను ఒక కుటుంబానికే పరిమితం చేసే ప్రయత్నం జరిగిందన్నారు. ఉద్యమకారులకు పెన్షన్‌లు, ఇళ్ల స్థలాలు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్‌గా కె.కేశవరావును, సభ్యులుగా పొన్నం ప్రభాకర్ గౌడ్, కోదండరాం రెడ్డి, అద్దంకి దయాకర్, శోభన్ రెడ్డి తదితరులను నియమించడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన గౌరవం కల్పించే దిశగా ఈ కమిటీ కీలకంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అమరవీరుడు శ్రీకాంతచారి తల్లి శంకరమ్మకు తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలిగా అవకాశం కల్పించడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల పట్ల గౌరవాన్ని చాటుకుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్, ఐనవోలు టెంపుల్ డైరెక్టర్ భీమా నాయక్, వర్ధన్నపేట 12వ వార్డు కౌన్సిలర్ సిరిపెల్లి వాణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం పెంచిన పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలను వెనక్కి తీసుకోవాలి

సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



**రఘునాథపల్లి, మే 16 (ప్రజాజ్యోతి) :** రఘునాథపల్లి మండల కేంద్రంలో పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాద గిరి డిమాండ్ చేసారు. శనివారం మండలకేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కేంద్రం పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలకు నిరసనగా రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి మాట్లాడుతూ....దేశ ప్రధాని నరేంద్ర మోడీ మొన్న జరిగిన ఐదు రాష్ట్రా ఎన్నికలలో పెట్రోల్,డీజిల్,గృహ అవసరాల గ్యాస్ ధరలను పెంచనని ప్రజలకు చెప్పడం జరిగింది. ఎన్నికల అయిపోగానే మోడీ హైదరాబాద్ వచ్చి రాష్ట్ర ప్రజలకు గ్యాస్ వాడకం తగ్గించండి,పెట్రోల్ డీజిల్ వాడకం తగ్గించండి,బంగారం కొనుగోలు చెయకండి అని చెప్పడం జరిగింది. అంతలోనే ఢిల్లీకి వెళ్లిన మూడు రోజులకే మాట మార్చి డీజిల్,పెట్రోల్, గృహ అవసరాలకు ఉపయో గపడే గ్యాస్ రేట్లు పెంచి సామాన్యులపై అదనపు భారం మోపి ఆర్థికంగా ప్రజలు చితికి పోయేలా మోడీ విధానాలు ఉన్నాయని అయన కేంద్రం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఒకవైపు మహాలక్ష్మి పథకం పేరుతో ప్రభుత్వం ఫ్రీ బస్సులు నడుపుతుంటే,ఆటో నడుపుకునే సామాన్య కార్మి కుడు,ఆటో నడవక కుటుంబాన్ని పోషించలేక సతమతమవు తుంటే,మరోవైపు పెంచిన డీజిల్ ధరల భారం మోయలేక తలలు పట్టుకుంటున్నారని అయన ఆందోళన వ్యక్తం చేసారు. ఒకవైపు కేంద్రం అనాలోచిత నిర్ణయాలతో రూపాయి పతనం కాగా,పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో సామాన్య ప్రజానీకానికి ఆర్థిక భారం వెంటాడు తుంటే, మళ్ళీ పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలతో సామాన్యడు కుటుంబాన్ని పోషించలేక సతమతమవుతూ ఉన్నారని అయన తెలిపారు. కేంద్రంలో మోడీ నిర్ణయం సామాన్యుని నడ్డి విరిచే విదంగా ఉందని అయన మండి పడ్డారు. ప్రధాని మోడీ కార్పొరేట్లకు కొమ్ము కాస్తూ, అంబానీ ఆధానీలకు వెన్నుదన్నుగా నిలుస్తూ దేశ ప్రజల బాగోగులను గాలి కోదిలేసారని అయన అన్నారు. కేంద్రంలో మోడీ అమిత్ షాలు కలిసి సామాన్య ప్రజలను దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని అయన తెలిపారు. కేంద్రం నిర్ణయాలపై ప్రజలు తిరగబడే రోజులు రాకముందే పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను నియంత్రణలోకి తీసుకురావాలని అయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

లేని పక్షంలో రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదని అయన హెచ్చరిం చారు. అనంతరం దేశ ప్రధాని మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమం లో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కందుకూరు మల్లేశం, పార్టీ నాయకులు పసుల దాని యెల్, తుడి శ్రీనివాస్, నాల్కపల్లి దావీదు,గొంగళ్ళ వెంకటయ్య, గుండె సుధాకర్, గొంగళ్ళ మహేందర్,భాషపాక ఏలియా, సుద్దాల శ్రీకాంత్,కావటి కీర్తిక,ఆటో యూనియన్ నాయకులు అడ్డూరి శ్రీనివాస్,తాళ్ల పెల్లి మహేందర్,బైరపాక నర్సింగ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 18న ప్రకృతి విపత్తులపై మాక్ ఎక్సర్సైజ్‌ను పకడ్బందీగా నిర్వహించాలి





- మాక్ ఎక్సర్సైజ్ ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి
- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

**హనుమకొండ, మే 16 (ప్రజా జ్యోతి) :** రెవెన్యూ, పోలీస్, ఎస్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక, మున్సిపల్, తదితర శాఖల సమన్వయంతో ఈనెల 18న నిర్వహించనున్న ప్రకృతి విపత్తులపై మాక్ ఎక్సర్సైజ్‌ను విజయవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించనున్న మాక్ ఎక్సర్సైజ్ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ, ప్రకృతి విపత్తులు, ప్రమాదాలు సంభవించినప్పుడు వివిధ శాఖలు సమన్వయంతో తక్షణ రక్షణ, సహాయక చర్యలు ఎలా చేపడతాయో ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హనుమకొండ నగర పరిధిలోని టీఎన్‌జీఓస్ కాలనీ ఫేజ్-2, వివేక్‌నగర్, సమ్మయ్యనగర్, ప్రగతినగర్, గోపాలపూర్, టీవీ టవర్ కాలనీ, యూపీహెచ్‌సీ లస్కర్‌సింగారం ప్రాంతాల్లో ఈ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే ఈ కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మాక్ డ్రిల్ నిర్వహణకు సంబంధించి ట్రాన్స్‌పోర్టేషన్, కమ్యూనికేషన్స్, అగ్నిమాపక సేవలు, సమాచారం మరియు ప్రణాళిక, అత్యవసర సహాయం మరియు ఆశ్రయ కేంద్రాలు, వైద్య సేవలు, వ్యవసాయం, పశుసంవర్ధక సంక్షేమం, విద్యుత్, ఇంధన సరఫరా తదితర విభాగాలకు సంబంధించిన అవసరమైన బృందాలు, పరికరాలు, వనరులు, లాజిస్టిక్ సదుపాయాలను ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులకు సూచించారు. మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించే ప్రాంతాల్లో ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రకృతి విపత్తులు సంభవించిన సమయంలో ప్రభుత్వం చేపట్టే రక్షణ చర్యలపై స్థానికులకు వివరించాలని తెలిపారు. బల్దియా స్వచ్ఛ ఆటోల ద్వారా ఆయా ప్రాంతాల్లో ముందస్తుగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించే ఏడు ప్రాంతాల్లో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. శ్రీనివాస్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎండి. ఆయూబ్ అలీ, హనుమకొండ ఏసీపీ నరసింహారావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుదర్శన్ రెడ్డి, ఎస్‌డీఆర్ఎఫ్ అధికారి రవి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగం సూపరింటెండెంట్ నాగరాజు, మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, ఎస్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజల సమస్యల పరిష్కారానికి 24ఐ7 టోల్ ఫ్రీ సహాయ కేంద్రం ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా






**జనగామ జిల్లా ప్రతినిధి మే 16 (ప్రజాజ్యోతి) :** జిల్లా ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో 24ఐ7 టోల్ ఫ్రీ సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సహాయ కేంద్రం ద్వారా వరి సేకరణ, తాగునీటి సరఫరా, గ్యాస్ సరఫరా, ఇంధన సరఫరా, తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించి, వెంటనే పరిష్కార చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని జీపీఓలు, పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ సిబ్బంది ప్రతి గ్రామంలో ప్రజలకు ఈ సమాచారం చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. అదే విధంగా గ్రామ పెద్దలు, స్వయం సహాయక సంఘాలు, రైతు సంఘాలు, యువజన సంఘాలు వాట్సాప్ గ్రూపుల ద్వారా కూడా ఈ హెల్ప్‌లైన్ వివరాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నంబర్ : 1800-425-6605 ఉచిత కాల్ - 24ఐ7 సేవలు

## చదువుతోపాటు కళలు, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి





**హనుమకొండ, మే 16 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులు చదువుతోపాటు కళలు, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించి సర్వతోముఖాభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. శనివారం హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ప్రైమరీ పాఠశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక--99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో "ఆర్ట్, క్రాఫ్ట్, కల్చరల్ డే" వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్‌కు విద్యార్థినులు కోలాటంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ఆర్ట్, క్రాఫ్ట్ వస్తువులతో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను, చిత్రలేఖనాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారు రూపొందించిన కళాఖండాల ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ విద్యార్థులు మన సంస్కృతి, సంప్రదాయాలు, కళలను ప్రతిబింబించేలా అద్భుతమైన నృత్య ప్రదర్శనలు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు రూపొందించిన ఆర్ట్, క్రాఫ్ట్ వస్తువులు ఎంతో సృజనాత్మకంగా ఉన్నాయని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో సమానంగా ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. కేజీబీవీల్లో ఆర్ట్, క్రాఫ్ట్ అంశాలపై శిక్షణ అందించేందుకు వృత్తి నిపుణులైన ఇన్‌స్ట్రక్టర్లు అందుబాటులో ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు ఇది మంచి అవకాశమని చెప్పారు. విద్యా అంటే కేవలం పుస్తకాలు చదివి మంచి మార్కులు, ర్యాంకులు సాధించడం మాత్రమే కాదని, విద్యార్థి యొక్క సర్వతోముఖాభివృద్ధి ఆల్‌రౌండ్ డెవలప్మెంట్ అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. సంగీతం, నృత్యం వంటి కళల ద్వారా విద్యార్థుల మేధస్సు అభివృద్ధి చెందుతుందని శాస్త్రీయంగా నిరూపితమైందన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు చదువుతోపాటు ఇతర రంగాల్లో ప్రతిభ కనబరచేలా ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఉపయోగంలో లేని వస్తువులను పునర్వినియోగం చేసి వినూత్న క్రాఫ్ట్ ఉత్పత్తులను తయారు చేయడం పట్ల విద్యార్థులు మంచి ఆలోచనలతో ముందుకు వస్తున్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సమాజం, ప్రకృతి పట్ల బాధ్యతాయుత దృక్పథాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ బాలభవన్ విద్యార్థులు "ఏకదంతాయ వక్రతుండాయ" గీతానికి, జయగిరి ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులు బంజారా గీతానికి చేసిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజు గౌడ్, ఎడ్యుకేషన్ ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్, ఏఎంఓ డాక్టర్ మన్మోహన్, జీసీఈఓ సునీత, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ధర్పల్లిలో మెడికల్ షాపుల బంద్‌కు మద్దతు




**ధర్పల్లి,మే16(ప్రజా జ్యోతి)** దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న ఔషధ విక్రయాలను నిలిపివేయాలని, నకిలీ మందుల విక్రయాలను అరికట్టాలని, మెడికల్ రంగానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 20న మెడికల్ షాపులను బంద్ చేయనున్నట్లు ధర్పల్లి మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సంఘం అధ్యక్షుడు వెంకట్ ఆధ్వర్యంలో స్థానిక డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీఓ రాజేష్, సర్పంచ్ శ్రీనివాస్, వీడీసీ చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు. దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ ఔషధ విక్రయాలపై నియంత్రణ విధించాలని, అనుమతులు లేని విక్రయాలను అడ్డుకోవాలని, రోగుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు దయానంద్, కార్యదర్శి ఢ ఈసీ సభ్యుడు సంతోష్, యూనియన్ సభ్యులు యుగంధర్, ప్రసాద్, వెంకటేష్, రజాక్, ముకేష్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేను కలిసిన పంచాయతీ ట్రిబ్యునల్ సభ్యుడు బస వేణుగోపాల్ యాదవ్

- ఇటీవల పంచాయతీరాజ్ ట్రిబ్యూనల్ సభ్యుడిగా నియామకం
- ఎమ్మెల్యే డా ఆర్ భూపతి రెడ్డితో మర్యాదపూర్వక భేటీ
- వేణు యాదవ్‌ను అభినందించిన ఎమ్మెల్యే



**నిజామాబాద్ రూలర్ ( ప్రజా జ్యోతి )మే 16** ఇటీవల తెలంగాణ ప్రభుత్వ పంచాయతీరాజ్ ట్రిబ్యూనల్ సభ్యునిగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బస వేణుగోపాల్ యాదవ్ శనివారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని కలిశారు. ఈ మేరకు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాల పై చర్చించారు. నూతనంగా నియామకం కావడం పట్ల ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి ఆయన్ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో వేణు గోపాల్ యాదవ్ చేసిన సేవలను ఎమ్మెల్యే అభినందించారు. పార్టీలో కష్టపడ్డవారికి సముచిత స్థానం దక్కుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు .

### మన ఊరు మన భద్రత

## గ్రామస్తులకు పోలీసుల అవగాహన





**ధర్పల్లి,మే16(ప్రజా జ్యోతి)** మన ఊరు -- మన భద్రత, మన బాధ్యత" అనే నినాదంతో గుడి తాండా (సీతాయిపేట్)లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ధర్పల్లి ఎస్సై ఎల్. రామ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడిన ఎస్సై ఎల్. రామ్, ప్రస్తుతం వేసవి తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింకులు, ఫోన్ కాల్స్, ఓటీపీ వివరాలు ఇతరులకు ఇవ్వొద్దని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వారు సీటు బెల్ట్ వినియోగించాలని సూచించారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. గ్రామ భద్రత అందరి బాధ్యత అని తెలిపారు.

# దివ్యాంగ విద్యార్థులకు జీవనోపకరణాలు అందజేత

– ఎంఈఓ ఆనంద్ రావు







**రామారెడ్డి మే 16 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లాలోని కళాభారతి యందు తెలంగాణ సమగ్ర శిక్ష విద్యాశాఖ మరియు భారతీయ జీవనోపకరణాల తయారీ సంస్థ వారి సమన్వయంతో జిల్లాలోని వివిధ మండలాలలో గల వివిధ రకాల వైకల్యాలు గల విద్యార్థులకు శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సదస్సులో మండల విద్యాశాఖ అధికారి ఆనంద్ రావు పర్యవేక్షణలో గత సంవత్సరం ఆగస్టులో డాక్టర్ల పర్యవేక్షణలో నిర్ధారణ చేయబడిన వారికి జీవనఉపకరణాలను అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా రామారెడ్డి మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన 9 మంది వివిధ రకాల దివ్యాంగత్వం గల విద్యార్థులకు ముఖ్య అతిథి గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ అలాగే వైస్ చైర్పర్సన్ జిల్లా విద్యాశాఖ అధికారి రాజు,జిల్లా దివ్యాంగ విద్యార్థుల సమన్వయకర్త నాగేందర్, వేణు శర్మ, కామారెడ్డి మండల విద్యాశాఖ అధికారి సమక్షంలో ఈ ఉపకారణాలను పంపిణీ చేయడం జరిగింది. రామారెడ్డి మండలంలోని గోకుల్ తండా మరియు ఇసనపల్లి ,రామారెడ్డి, కన్నాపూర్ ,రెడ్డిపేట్, మరియు రెడ్డి పెట్ తండా గ్రామాలకు చెందిన దివ్యాంగ విద్యార్థులకు జీవనోపకరణాలను అందించి వాటిని ఉపయోగించే విధానం మరియు వాటి వల్ల కలిగే ప్రయోజనాలను క్లుప్తంగా తల్లిదండ్రులకు విద్యార్థుల సమక్షంలో వివరించి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామారెడ్డి భవిత పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయులు రమేష్, శశి కుమార్, సృజన, పాల్గొన్నారు.

## భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం సమావేశం



**రామారెడ్డి మే 16 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా బిఎన్ఆర్ కేఎస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ...! మండల జిల్లాల వారీగా నాయకత్వాన్ని బలోపేతం చేయాలని వారు సూచించారు. అదేవిధంగా కార్మికుల కోసం నా జీవితాంతం అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పు సాయికుమార్ మాట్లాడుతూ..! వచ్చే నెలలో కామారెడ్డిలో పెద్ద సభ ఏర్పాటు చేసి విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జ్ఞానబోయిన శ్యామ్ జిల్లా కార్యదర్శి ఎండి రజాక్ జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ బాబు సిద్దిపేట జిల్లా కోశాధికారి అంకిరెడ్డి పల్లినరసింహులు, రామారెడ్డి మండల అధ్యక్షులు బింగి ప్రసాద్, రామారెడ్డి మండల సలహాదారు రాచమల్ల శ్రీనివాస, టౌన్ ప్రెసిడెంట్ దేమే రవి,బిక్నూర్ మండల కడవెరుగు సిద్ధ రాములు, యాదగిరి, నాగులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం అవగాహన ర్యాలీ





**సిరికొండ ( ప్రజా జ్యోతి) మే 16** సిరికొండ మండల కేంద్రంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం అవగాహన ర్యాలీ నిర్వహించారు ఇక కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ అరవింద్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో దోమల ద్వారా డెంగ్యూ జ్వరం వ్యాపిస్తుంది కావున సిరికొండ మండల ప్రజలు నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో దోమలు ఎక్కువ వ్యాప్తి చెందడం జరుగుతుంది కాబట్టి మీరు ఉండే ప్రదేశాలను ఎప్పుడు శుభ్రపరుస్తూ ప్రతి శనివారం డ్రై డే గా పాటించాలని దోమతెరలు మస్కిటో రిఫరెంట్లు, శరీరాన్ని కప్పి వస్త్రాలను ధరించాలని జ్వరం వస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు

### బోధన్ తాసిల్దార్ రెండు బులేరో ఇసుక వాహనాలు పట్టివేత



**ప్రజాజ్యోతి బోధన్. మే. 16..** నిజామా బాద్ జిల్లా బోధన్ డివిజన్లోని సాలూరు మండలం మంజీర నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు బులేరో వాహనాలను శుక్రవారం రాత్రి బోధన్ మండలం నాగన్ పల్లి వద్ద బోధన మండల తాసిల్దార్ విట్టల్ తెలిపారు కేసు నిమిత్తం రెండు వాహనాలను పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు ఆయన చెప్పారు ఇసుక అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే కేసులో నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

### బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఒక గుర్తు తెలియని మగ మనిషి మృతదేహం



**ప్రజాజ్యోతి బోధన్ మే. 16..** జామా బాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గుర్తుతెలియని మగ మనిషి మృతదేహం లభ్యమైనది. ఉదయం పోలీస్ వారికి వచ్చిన సమాచారం మేరకు ఉదయం సమయం అందాజ 10 గంటల సమయంలో ఒక వ్యక్తి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద స్పృహ తప్పి పడిపోయి ఉన్నాడు పోలీస్ వారు ఆసుపత్రి సిబ్బంది సాయం తో అతనిని ఆసుపత్రి కి తరలించగ డాక్టర్ గారు పరిశీలించి చూడగా అప్పటికే మృతిచెందినడాని తెలపగ చుట్టుపక్కల అతనికి సంబంధించిన వారి గురించి విచారించగ ఎవరు లేరని తెలిసింది అట్టి వ్యక్తికి సుమారుగా 45-50 సంవతరాలు కలిగి, ఎత్తు 5.6 ఫీట్ కలదు, నీలం రంగు షర్ట్ నలుపు రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడు కావున అతనిని గుర్తుపడితే 8712659778 ,8712659870 కి సంప్రదించ గలరు,

# ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం రోడ్డెక్కిన రైతన్నలు

**– జాతీయ రహదారిపై రాస్తారోకో – మిల్లర్ల దోపిడీని అరికట్టాలని డిమాండ్**



**నాగిరెడ్డిపేట్,మే16(ప్రజాజ్యోతి):** ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం అమ్ముకోవడానికి అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో పంటలు కోసి ధాన్యాన్ని కోనుగోలు కేంద్రానికి తెచ్చి నెలలు గడుస్తున్న ధాన్యం కొనుగోలు చేయడంలో ఆలస్యం జరుగుతుండటంతో ఆగ్రహించిన రైతులు జాతీయ రహదారిపై రోడ్డెక్కి రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. రైతులు రహదారి పై బైఠాయించడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా స్థంబించాయి. కొంతసేపు ట్రాఫిక్ కి తీవ్ర అంతరాయం ఏర్పడింది. మాల్తుమ్మెద గ్రామంలో మాల్తుమ్మెద సొసైటీతో పాటు ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కోనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని,కోనుగోలు కేంద్రం ప్రారంభించి నెలలు గడుస్తున్న కేవలం 20శాతం ధాన్యం మాత్రమే తరలించడం జరిగిందని,రెండు కోనుగోలు కేంద్రంలో సుమారు 150 లారీల ధాన్యం నిలువ ఉందని,ఇప్పటివరకు కేంద్రాల్లో ధాన్యం తూకం వేసి 6 వేల బస్తాలు నిలువ ఉందని,లారీలు రాక ధాన్యం పోక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని రైతులు వాపోయారు. కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం లారీల కొరతతో రైస్ మిల్లులకు చేరక అరిగోస పడుతున్నారని,లారీల కొరత చాలా ఎక్కువగా ఉందని అధికారులు లారీలు వచ్చేలా చూడాలని పేర్కొన్నారు. ధాన్యం కోసి ఆరబెట్టిన తర్వాత దాదాపు 10 నుంచి 18 రోజుల వరకు రైతులు కోనుగోలు కేంద్రాల్లోనే పడిగాపులు కాస్తున్నారని ధాన్యం తూకం వేసిన తర్వాత ధాన్యాన్ని లోడ్ చేయాలంటే లారీ డ్రైవర్లు ఒక ధాన్యం బస్తాకు రూ.3 ఇస్తేనే ధాన్యాన్ని లోడ్ చేస్తామని,లేదంటే చెయ్యమని బెదిరిస్తున్నారన్నారు. రైస్ మిల్లర్లు,లారీ డ్రైవర్లు కలిసి దోచుకుంటే అధికారులు మాములుగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపించారు. సమాచారం తెలుసుకున్న ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి ఘటన స్థలానికి చేరుకొని రైతులతో చర్చలు జరిపారు. సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి లారీలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన రైతులు తహాశీల్దార్ రావాలని మా రైతుల గోస వినాలని డిమాండ్ చేయడంతో ఆర్ఐ మహేష్ చంద్ర సంఘటన స్థలానికి చేరుకోవడంతో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అధికారుల హామీతో రైతులు తమ ఆందోళనను విరమించారు.,అనంతరం అధికారులు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామా సర్పంచ్ సాయిలు,గ్రామస్థులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

**6రోజుల నుంచి ఒక్క లారీ రాలే..**

**– ఈటెల యేసయ్య మాల్తుమ్మెద గ్రామా రైతు**



నావి 1000 సంచుల దాన్యం కోనుగోలు కేంద్రంలోనే ఉన్నాయి. ధాన్యం తూకం వేసి 6 రోజులవుతున్నా ఇప్పటివరకు ఒక్క లారీ రాలే. మా గ్రామానికి లారీలే రావడం లేదు. ఎవరికి చెప్పిన పట్టించుకోవడం లేదు. ధాన్యం కొనుగోళ్లలో రైస్ మిల్లరు దోపిడీ చేస్తున్నారని తరుగు ఇస్తేనే లారీలను అన్ లోడ్ చేస్తున్నారని,లారీ డ్రైవర్లకు బస్తాకు రూ.3ఇస్తేనే ధాన్యం లోడ్ చేస్తామని అంటున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి లారీలను పంపించి ధాన్యం పోయేలా చూడాలి. యాసంగిలో పండించిన ధాన్యం మిల్లర్ల వద్దకు చేర్చాలంటే తల ప్రాణం తోకకు వస్తుంది..

**– బోయిని నరేష్ మాల్తుమ్మెద గ్రామా రైతు**



యాసంగిలో పండించిన ధాన్యం మిల్లర్ల వద్దకు చేర్చాలంటే తల ప్రాణం తోకకు వస్తోందని నావి 800 సంచుల ధాన్యాన్ని తూకం వేసి 3 రోజులవుతున్నా ఇప్పటివరకు ఇప్పటివరకు రైసుమిల్లుకు ధాన్యం పోలె. ఎవరికి చెప్పిన పట్టించుకోవడం లేదు. లారీ డ్రైవర్లకు బస్తాకు రూ.3ఇస్తేనే ధాన్యం లోడ్ చేస్తామని అంటున్నారు. రోజు కొనుగోలు కేంద్రంలోనే పడిగాపులు కాస్తున్నాం. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి లారీలను పంపించి ధాన్యం తరలించేలా చర్యలు తీసుకోవాలి.







**ధాన్యం దిగుమతిలో మిల్లర్లల అలసత్వం**

కోనుగోలు కేంద్రం నుంచి ధాన్యం ఎగుమతి చేసిన రైస్ మిల్లర్లుకు పంపితే ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడం లేదని,మిల్లుర్లు సైతం తాలు,తేమ పేరుతో క్వింటాకు మూడు నుంచి నాలుగు వరకు తరుగుకు అంగీకరిస్తేనే ధాన్యం దిగుమతి చేసుకుంటామని కొర్రీలు పెడుతుండడంతో ఒక్కో లారీ రెండు,మూడు రోజులు మిల్లుల వద్దే ఆగిపోయాయని,మిల్లర్లతో సంప్రదింపులు జరిపి వెంట వెంటనే సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని. రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసుకుని రైతులు ఎదురుచూస్తున్నారని రైతులు వాపోయారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోని లారీలు వచ్చేలా చూడాలని కోరారు.

# పంట మార్పిడి అవసరం

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు
అన్నదాతల అవగాహన కార్యక్రమం"






**మాచారెడ్డి మే 16.(ప్రజాజ్యోతి)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు– అన్నదాతల అవగాహన కార్యక్రమం " ను మాచారెడ్డి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల నుండి డా సంపత్ కుమార్ మరియు డా. సునీల్ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ నుండి , వ్యవసాయ అధికారి పవన్ కుమార్,వ్యవసాయ విస్తరణ అధికారి సంజీవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వరిలో సన్న గింజ రకాలు, వాటి లక్షణాలు తెలుపుతూ రైతు సన్న గింజ రకాలు వేయడం ద్వారా బోనస్ పొందవచ్చని తెలిపారు. పంట మార్పిడి, అవసరం అయిన మేరకే రసాయనాలు వాడటం గురించి తెలిపారు. పవన్ కుమార్, మాట్లాడుతూ మోతాదు ప్రకారం రైతులు యూరియా వాడాలని, సాగు ఖర్చు తగ్గించి నేల ఆరోగ్యం కాపాడాలని కోరారు. వానకాలం మరియు యాసంగికి అనువైన వరి సన్న రకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలు పండించాలని కోరారు. సేంద్రియ పద్ధతులు పాటించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని తినాలని తెలిపారు. గ్రామ సర్పంచ్, మరియు గ్రామ ఉప సర్పంచ్ ఐలయ్య రైతులు శాస్త్రవేత్తలు చెప్పిన విషయాలు పాటించి లాభం పొందాలని సూచించారు. శ్రీకాంత్ అనే రైతు సమగ్ర వ్యవసాయ పద్ధతి ద్వారా ఎలా లాభం పొందవచ్చని తన అనుభవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా రైతులు వారి సందేహాలు నివృత్తి చేసుకున్నారు. పచ్చి రొట్ట మరియు విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు.

# ప్లాస్టిక్ రహిత అడవులే లక్ష్యం



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నర్సాపూర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దివ్య అన్నారు. అటవీ శాఖ, 'సేవ్ వాటర్ అండ్ నేచర్' స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కాసిలా ఫార్మ్స్ నుండి నర్సాపూర్ ఫారెస్ట్ అర్బన్ పార్క్ వరకు శనివారం ప్రత్యేక అటవీ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. రహదారి ఇరుపక్కలా పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను అటవీ సిబ్బంది, స్వాన్ వాలంటీర్లు సేకరించి తొలగించారు. అనంతరం ఎఫ్ఆర్ఓ దివ్య మాట్లాడుతూ.. అడవుల్లో ప్లాస్టిక్ పడేయడం వల్ల వన్యప్రాణుల మనుగడకు ముప్పు వాటిల్లుతుందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ అడవులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఎఫ్ఎస్ఓలు సాయిరామ్, కరీముద్దీన్, రాజమని, శ్రీధర్, ఎఫ్‌బీఓ గోపాల్, అర్బన్ పార్క్ బేస్‌క్యాంప్ సిబ్బంది మరియు 'స్వాన్' సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– డాక్టర్ సారిక





**అల్లాదుర్గం మే 16 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సారిక కోరారు. జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయా శాఖల అధికారులతో డెంగ్యూ నివారణకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో పరిసరాలు, పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. డెంగ్యూ వ్యాధి నిర్మూలించాలంటే మురికి నీరు నిలవకుండా చూసుకోవాలని, దోమలు కొట్టకుండా పలు జాగ్రత్తలు పాటించాలని, దోమతెరలు ఉపయోగించాలన్నారు. ఎవరికైనా జ్వరం వచ్చి రెండు మూడు రోజులైనా తగ్గకపోతే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి తగు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే ప్రాణాలకే ప్రమాదమని హెచ్చరించారు. ఈ వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని, అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సౌమ్య సురేష్ గౌడ్, అంగన్వాడి సూపర్వైజర్ నాగమణి, కార్యదర్శి ప్రభాకర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ సాగుపై రైతులకు అవగాహన







**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 16 :** తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో రైతుల కోసం ప్రత్యేకంగా "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాస్త్రవేత్తలు ప్రభాకర్ రెడ్డి, విజయలక్ష్మి రైతులకు పంటల సాగులో అనుసరించాల్సిన ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించారు. రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటించడం ద్వారా భూమి సారాన్ని కాపాడుకోవచ్చని, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తూ సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని సూచించారు. అలాగే భూసార పరీక్షలను నిరంతరం నిర్వహించడం వల్ల తక్కువ ఖర్చుతో మంచి దిగుబడులు సాధించవచ్చని వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి గంగుమల్లు, గ్రామ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తల సూచనలు అమలు చేస్తే అధిక దిగుబడులు సాధించడం సులభమవుతుందని తెలిపారు. గ్రామంలోని రైతులకు సరిపడా యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్, వ్యవసాయ అధికారిని కోరారు. కార్యక్రమం ముగింపులో రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, ప్రకృతి స్నేహ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి, ఏఈఓ హరీష్, పాలకవర్గ సభ్యులు పిట్ల వేణు, జిన్న కృష్ణ, మన్నె తిరుపతి, సరితా పరమేష్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు, మేక్ ఇన్ యువత సభ్యులు, మహిళా రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# డెంగ్యూపై తూప్రాన్‌లో భారీ అవగాహన ర్యాలీ

– ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత డెంగ్యూ పరీక్షలు

– సూపరింటెండెంట్ డాక్టర్ అమర్ సింగ్




**తూప్రాన్ (ప్రజాజ్యోతి) మే 16:** మెదక్ జిల్లా తూప్రాన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అమర్ సింగ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 16న జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా ప్రజల్లో డెంగ్యూ జ్వరంపై అవగాహన పెంచడం ప్రధాన లక్ష్యమన్నారు. డెంగ్యూ వ్యాధి ఏడిస్ ఈజిప్టై దోమ కుట్టడం వల్ల వస్తుందని, ఈ దోమ పగటి సమయంలో ఎక్కువగా కుడుతుందని తెలిపారు. తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, కీళ్ల నొప్పులు, ఒంటిపై దద్దుర్లు, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్లేట్‌లెట్స్ తగ్గిపోతే డెంగ్యూ హెమరేజిక్ ఫీవర్ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, కూలర్లు, పూల కుండీలు, టైర్లు, కొబ్బరి చిప్పల్లో వారం వారానికి నీళ్లు తొలగించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెంగ్యూ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డెంగ్యూకు ప్రత్యేక మందు లేదని, వైద్యుల సూచన మేరకు పారాసెటమాల్ మాత్రమే వాడాలని, ఆస్పిరిన్, బ్రూఫెన్ వంటి మందులు వాడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ సిబ్బంది, పీహెచ్‌సీ మనోహరాబాద్ సిబ్బంది, సీహెచ్ఓ బాల నరసయ్య, డాక్టర్ పద్మకుమారి, ఏఎన్ఎం శ్యామల, హెల్త్ అసిస్టెంట్ దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మనోహరాబాద్ పలు గ్రామాల

# కానుకొని టీజీఐఐసి పరిశ్రమలకు భూములు సిద్ధం..?










- తూప్రాన్ మండల్ ధర్నాపూర్ గ్రామ శివారులో టీజీఐఐసి 130 ఎకరాల భూమి పరిశ్రమలకు కేటాయింపు
- తూప్రాన్ మండల గ్రామ శివారులో పరిశ్రమల ఏర్పాటు మనోహర మండల గ్రామాలకు ఆనుకుని ఉన్న పరిశ్రమ భూములు
- పరిశ్రమల ఏర్పాటు తర్వాత పక్క గ్రామాలకు ఉపాధి కలిగేనా
- ఇతర గ్రామాల శివారు అయిన ప్రభుత్వ భూముల్లో పరిశ్రమల ఏర్పాటు మా గ్రామాలకు ఎలాంటి ముప్పు ఉండొద్దని పలువురు అంటున్నారు
- ఇక్కడ ఎలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారు రెవెన్యూ ద్వారా అగ్రహారం
- వెంకటాపూర్ ధర్మరాజు పల్లి కోనాయిపల్లి పిటి గ్రామాలకు తెలిపాలని పలువురు డిమాండ్

**మనోహరాబాద్, మే 16 ( ప్రజా జ్యోతి )** మెదక్ జిల్లా తూప్రాన్ మండల్ గన్నాపురం గ్రామ శివారు మనోహరాబాద్ మండల్ గ్రామాల కానుకుని ఉండటంతో పక్క మండల ఐన తూప్రాన్ గ్రామ శివారులో టి జి ఐ ఐ సి 130 ఎకరాల భూమిని పరిశ్రమలకు ప్రభుత్వం కేటాయించింది. దీంతోపాటు పక్క మండల్ శివారు మనోహరాబాద్ గ్రామాలకు అనుకొని ఉండటంతో ఇక్కడి ప్రజలకు ఉపాధి కలుగుతుందా లేక పరిశ్రమలు స్థాపించాక రాత్రి వేళల్లో కంటిమీద కునుకు లేకుండా చేస్తాయా అనే ఆలోచనలో మనోహరాబాద్ మండలం గ్రామాల ప్రజలు వాపోతున్నారు. తూప్రాన్ మండల శివారు కావడంతో పరిశ్రమలు స్థాపించాక పరిశ్రమల టాక్స్ బిల్లులు ఆ గ్రామాలకు వెళుతుంటే మనోహరాబాద్ మండల గ్రామాల ఆనుకొని ఉండడంతో పరిశ్రమలకు ఇబ్బందులు కలిగే అవకాశాలు ఉన్నాయని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. వీటిపై వెంటనే జిల్లా జిల్లా కలెక్టర్ పరిశ్రమల చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలతో సమీక్షించి పరిశ్రమలకు ఏర్పాటయ స్థలాలను చూసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మనోహరాబాద్ మండల్ గ్రామాల కానుకోనున్న పరిశ్రమలు ఏర్పాటు కావడంతో ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని ప్రజలు ప్రభుత్వంపై పలు విమర్శలు చేస్తున్నారు. లేనియెడల త్వరలో గ్రామాలకు ఇబ్బందులు కదిలితే ఉద్యమాల కైనా సిద్ధం అంటున్నారు.

# ప్రజల శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం





**సిద్ధిపేట ,మే 16 ,(ప్రజాజ్యోతి) :** ప్రజల సంక్షేమాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ప్రజాహిత పాలనను చాటుకుందని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ మండలాలకు చెందిన 80 మంది లబ్ధిదారులకు 38 లక్షల రూపాయల విలువైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం పూజల హరికృష్ణ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి గొప్ప భరోసాగా నిలుస్తోందన్నారు. అనారోగ్య సమస్యలు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సీఎం సహాయనిధి అందేలా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం సహాయనిధి చెక్కులు ఎక్కువగా పార్టీ కార్యకర్తలు, నాయకులకు మాత్రమే మంజూరు చేసేవారని ఆరోపించారు. నిజంగా ఆపదలో ఉన్న పేద ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం పార్టీలు, కులాలు, వర్గాలకు అతీతంగా ప్రతి అర్హులైన కుటుంబానికి సీఎం సహాయనిధి అందేలా చర్యలు తీసుకుంటోందన్నారు. వైద్యం కోసం పేద కుటుంబాలు అప్పుల పాలవకుండా ఉండేందుకు భారీ మొత్తాల్లో సహాయం అందిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో సీఎం సహాయనిధి పేరుతో తక్కువ మొత్తాలు మంజూరు చేసి చేతులు దులుపుకునేవారని, పేదల ఆరోగ్యం, శ్రేయస్సుపై వారికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజల ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని నిజమైన ప్రజా పాలన అందిస్తోందని అన్నారు. రాష్ట్ర ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి మార్గదర్శకత్వంలో సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలీముద్దిన్ అహ్మద్, దాస అంజన్న, గుర్రం అంజిరెడ్డి, రాజబహాదూర్ రెడ్డి, కొత్త మహిపాల్ రెడ్డి, కొడారి మల్లారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ బస్స వంశీ, టీఎంపీఎస్ అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్, పంతం శ్రీనివాస్, వాహబ్, ఆత్మ డైరెక్టర్ చోట అజమాత్, అనిల్ కుమార్ రెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## గోవధ నిషేధం: పశువులు

# అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవు

– ఎస్ఐ మహమ్మద్ మోహీనుద్దీన్



**కొల్చారం, మే 16,(ప్రజాజ్యోతి ):** రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా కొల్చారం మండల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా గోవులు, దూడలు ఇతర పశువులను అక్రమంగా విక్రాయించడం, కొనుగోలు చేయడం నిషేధమని కొల్చారం ఎస్సై మహమ్మద్ మొయినుద్దీన్ తెలిపారు. శనివారం నాడు అయన మాట్లాడుతూ అనుమతి లేకుండా తరలించడం తెలంగాణ గోవధ నిషేధం మరియు పశు సంరక్షణ చట్టం, 1977 ప్రకారం చట్టరీత్యా నేరమన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి గోవుల అక్రమ రవాణా, వధ లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడతాయని ఎస్సై హెచ్చరించారు. పశువులను తరలించేవారు తప్పనిసరిగా సంబంధిత అనుమతి పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు వాహన తనిఖీలు రాత్రి గస్తీ నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు శాంతి భద్రతలను కాపాడుతూ పరస్పర మతసామరస్యాన్ని పాటించాలన్నారు ,అనుమానస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## ధాన్యాన్ని త్వరితగతిన అన్లోడింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని

# మిల్లర్లను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**హవేలీ ఘనపూర్ (ప్రజా జ్యోతి) మే 16:** హవేలి ఘనపూర్ మండలంలోని పలు రైస్ మిల్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. రైస్ మిల్లర్లు అన్లోడింగ్ ప్రక్రియ స్పీడ్ అప్ చేయాలని, హమాలీల కొరత లేకుండా చూడాలని, అధికారుల ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులు గంటల తరబడి వేచి ఉండకుండా తక్షణమే ధాన్యం దిగుమతి చేపట్టి, తూకం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. అకాల వర్షాల సంభవిస్తే రైతులు తీసుకొచ్చిన ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన టార్పాలిన్లు, నిల్వ సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం అన్‌లోడింగ్‌లో ఆలస్యం జరిగితే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బందితో తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ రహిత సమాజం నిర్మిద్దాం





**సిద్ధిపేట రూరల్ ,మే 16 ,(ప్రజాజ్యోతి) :** డెంగ్యూ లక్షణాలను తొలి దశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సీహెచ్ ధనరాజ్ సూచించారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ సీహెచ్ ధనరాజ్ మాట్లాడుతూ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, నీటి ట్యాంకులు మూతలతో ఉంచడం, దోమతెరలు వినియోగించడం, దోమల నివారణ మందులు ఉపయోగించడం ద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులను నివారించవచ్చున్నారు. జ్వరం, వణుకు, ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. అనంతరం కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీకాంత్ యాదవ్ బస్తీ దవాఖాన ప్రాంతంలో అవగాహన ర్యాలీని ప్రారంభించారు. దోమలు పుట్టకుండా -- కుట్టకుండా జాగ్రత్తలు పాటిద్దామనే నినాదాలతో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి నవీన్ రాజ్ కుమార్, ఎపిడెమియాలజిస్ట్ సోఫాన్, ఆరోగ్య విస్తరణ అధికారి కాల్వ చక్రధర్, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫైలేరియా సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బండి సంజయ్ కుమారుడిని అరెస్ట్ చేయాలి

## గోవింద్ నాయక్ డిమాండ్



**పరిగి, మే 16 (ప్రజాజ్యోతి) :** మైనర్ బాలికపై అత్యాచారం కేసులో ఫోక్సో చట్టం కింద ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి భగీరత్‌ను వెంటనే అరెస్టు చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ కార్యదర్శి, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన పేర్కొంటూ, చట్టాలు అందరికీ సమానంగా అమలు కావాలని తెలిపారు. నిరుపేదలు తప్పు చేస్తే నిర్భయ, ఫోక్సో, దిశా చట్టాల కింద వెంటనే అరెస్టులు, జైలు శిక్షలు లేదా ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయని, కానీ పెద్దల విషయంలో ప్రభుత్వాలు వారిని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. దేశభక్తి గురించి మాట్లాడే నాయకులు మైనర్ బాలికకు న్యాయం జరిగే విషయంలో ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెంటనే బండి సంజయ్‌ను కేంద్ర హోం సహాయ మంత్రి పదవి నుంచి తొలగించాలని, బండి భగీరత్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రంలోని సామాజిక, ప్రజా సంఘాలతో కలిసి రాష్ట్ర డీజీపీ కార్యాలయం, బీజేపీ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. మైనర్ బాలికకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని గోవింద్ నాయక్ తెలిపారు.

# డిప్యూటీ సీఎం భార్య మల్లు భట్టి నందిని విక్రమార్క శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



**మోమిన్ పేట్ మే 16 (ప్రజాజ్యోతి) :** వైశాఖ బ అమావాస్య శనివారం రావడంతో డిప్యూటీ సీఎం భార్య మల్లు బట్టి నందిని విక్రమార్క సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని ఈవో శాంతి కుమార్ తెలిపారు మోమిన్పేట్ మండల పరిధిలోని వెనక తల గ్రామంలో శనేశ్వరాలయంలో వైశాఖ బ అమావాస్య పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ ప్రాంగణం శనీశ్వరుని నామస్మరణతో వేదమంత్ర ఉచ్చరణతో మారుమ్రోగింది భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు ఆలయ ప్రాంగణం జన సందడితో కలకలలాడింది వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అర్చనకు పాత్రులు అయ్యారని అన్నారు పూజ అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగిందని తెలిపారు.

# భూలక్ష్మమ్మ అమ్మవారి వార్షికోత్సవంలో మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్





**బోయిన్ పల్లి, మే 16 (ప్రజాజ్యోతి) :**
ఓల్డ్ బోయిన్ పల్లి 262వ డివిజన్ బృందావన్ కాలనీలో నిర్వహించిన భూలక్ష్మమ్మ అమ్మవారి 9వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మాజీ కార్పొరేటర్ తనయుడు, యువ నాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముద్దం మల్లికార్జున్ యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేస్తూ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మీనా, రమా, కృష్ణవేణి, అంజమ్మ, సంధ్య, నీలమ్మ, నరసింహ, రామ్మోహన్, మట్టి శ్రీనివాస్, శ్యాంసుందర్, బుర్రి యాదగిరి, మల్లేష్ యాదవ్, చందు యాదవ్, ఉదయ్ మేకల తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఆరోగ్యం కోసం హైదరాబాద్ సెయిలింగ్ అనెక్స్ వెల్‌నెస్ కార్యక్రమం



**హైదరాబాద్, మే 16 (ప్రజా జ్యోతి) :** టెంపెస్ట్ అడ్వర్టైజింగ్ సంస్థ తన ఉద్యోగుల ఆరోగ్యం, ఫిట్‌నెస్ కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 21 రోజుల హెల్త్ ఛాలెంజ్ 'క్యాటథాన్' ముగింపు వేడుకలు నగరంలో సెయిలింగ్ అనెక్స్‌లో ఘనంగా నిర్వహించినట్లు టెంపెస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ తురాబ్ లక్డావాలా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవ స్ఫూర్తితో ప్రారంభమైన ఈ 'క్యాటథాన్' పోటీలలో టెంపెస్ట్ సంస్థకు చెందిన హైదరాబాద్, ముంబై, బెంగళూరు, పుణే శాఖల ఉద్యోగులు పాల్గొన్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఐఏఎస్, గౌరవ అతిథిగా యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఆఫ్ తెలంగాణ వైస్ ఛాన్సలర్ డా. కిషోర్ గోపినాథన్(పీహెచ్‌డీ) మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆఫీస్ సంస్కృతిలో భాగంగానే ఆరోగ్యం, ఫిట్‌నెస్‌కు కూడా ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో ముఖ్యమని చెప్పారు. ఈ ఛాలెంజ్‌లో మూడు వారాల పాటు అత్యధిక అడుగులు నడవాలనే లక్ష్యంతో ఒకరితో ఒకరు పోటీ పడి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన రేఖా ఓస్వాల్, ప్రసాద్ బి పవార్, అనంత కుండోజ్వార్ తదితరులకు అవార్డులు అందజేశారు.

# విద్యా వారోత్సవాలు అందరి బాధ్యత






- ఏఐతో మాయ చేస్తారు బాలికలు భద్రం
- విద్యార్థులకు అవగాహన కల్పించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గీతా లక్ష్మీ పట్నాయక్

**తాండూరు మే 16 ప్రజాజ్యోతి :** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గత ఆరు రోజులుగా తాండూరు పట్టణ శివారులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గీతా లక్ష్మీ పట్నాయక్ చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం నిర్వహిస్తున్న విద్య వారోత్సవాలలో భాగంగా విద్యతోపాటు ఆడపిల్లల భద్రత కూడా అంతే ముఖ్యమని చెప్పారు. ముక్యంగా నేటి సమాజంలో ప్రతి బాలికతో పాటు మహిళలు కూడా భద్రంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం నూతన టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో దానిని మంచి కోసం కాకుండా చెడు కోసం ఎక్కువగా ఉపయోగించే ప్రమాదకరమైన సమాజంలో మనం జీవిస్తున్నామని చెప్పారు. ఏ ఐ టెక్నాలజీ వచ్చింది అనే సంతోషం కంటే చెడు కోసం ఉపయోగించుకొని ఆడపిల్లల జీవితాలతో చలగాటమాడే ప్రమాదం ఎక్కువగా ఉందన్నారు. ఏది ఏమైనా విద్యా వ్యవస్థలో ఉన్నంతకాలం ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండా తల్లిదండ్రులకు లోబడి ఉన్నత చదువులు అభ్యసిస్తూ మంచిగా నడుచుకోవాలని సూచించారు. అనవసరంగా బయట వ్యక్తుల గారడి మాటలు నమ్మి మాయలో పడొద్దన్నారు. దీంతో భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన వారిగా మిగిలిపోతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్ లక్ష్మణ్, ఎ ఓ సులేమాన్, సిహెచ్ కిషన్ మహేందర్ రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు విద్యార్థులు ఉన్నారు.

# రాజ్యాంగబద్ధ పాలనకు ప్రజాప్రతినిధులు కట్టుబడి ఉండాలి - ముకుంద నాగేశ్వర్

- చట్టం ముందు అందరూ సమానమేనని ప్రభుత్వం నిరూపించాలి - పార్టీ ఫిరాయింపులు, వ్యక్తిగత రాజకీయాలతో ప్రజాస్వామ్యం బలహీనం



**పరిగి, మే 16 (ప్రజాజ్యోతి) :** తెలంగాణలో ప్రజాప్రతినిధుల తీరు "మాటల్లోనే రాజ్యాంగబద్ధంగా ఉందాం చేతల్లో వ్యక్తిగత రాజ్యాంగాన్ని అమలు చేసుకుందాం" అన్నట్లుగా ఉండడం దురదృష్టకరం అని ముకుంద నాగేశ్వర్ అన్నారు. అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు ప్రజల అభివృద్ధి కేంద్రంగా చెయ్యాల్సిన రాజకీయాలు వ్యక్తి కేంద్రంగా, వ్యక్తిగత, కుటుంబ సభ్యుల కేంద్రంగా దూషణలు, దుర్భాషలాడును గొప్ప అన్నట్లుగా తెలంగాణ సమగ్ర అభివృద్ధిని విస్మరిస్తూ వ్యవహరించడం బాధాకరమని బీజేపీ నాయకులు ముకుంద నాగేశ్వర్ శనివారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజల తప్పొప్పులను నిర్ణయించి, నిర్ధారించి, న్యాయం చేయడానికి పోలీసు, న్యాయవ్యవస్థలు ఉన్నాయని, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి హోదాలో ఉన్నటువంటి బండి సంజయ్ ఒక తండ్రిగా తన కుమారుడు పూర్తిగా అతని ఆదీనంలోనే ఉన్నట్లయితే ప్రత్యర్థులు అతని కుమారుడిపై కేసు పెట్టినప్పుడే బాధ్యతగా తన కుమారుడిని పోలీస్ స్టేషన్లో అప్పజెప్పి స్థానిక న్యాయవ్యవస్థపై నమ్మకంగా ఉంటే ఈరోజు హైకోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించడం, కొడుకు పోలీసులకు దొరకకుండా తప్పించుకొని ఉండే పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. ఒక హోం శాఖ సహాయ మంత్రి కొడుకే పోలీసులకు దొరకకుండా తప్పించుకొని తిరుగుతుంటే రాష్ట్రంలో శాంతభద్రతల విషయంలో పోలీసుల పనితీరుపై ప్రజలలో అనుమానాలు రికేత్తడమే కాకుండా సాధారణ ప్రజల రక్షణ పరిస్థితి ఏంటి అన్న ఆలోచన ప్రజల్లో కలుగుతుందని, కావున ప్రభుత్వ అధికారులు చట్టం ముందు అందరూ సమానమే అని ప్రజలందరిపై ఒకే విధంగా వ్యవహారాన్ని కలిగి ఉంటారన్న నమ్మకాన్ని అధికారులు ప్రజల్లో కలిగించినపుడే రాజ్యాంగం గెలిచినట్లవుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆయన సోదరుడు అధికారిక హోదా లేకుండానే పాల్గొనడం రాజ్యాంగ వ్యవస్థలకు తప్పుడు సంకేతాలు పంపుతున్నదని విమర్శించారు. అలాంటి కార్యక్రమాల్లో అధికారిక హోదా ఉన్నవారికే అవకాశం కల్పించాలని సూచించారు. గ్రామాల్లో ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచులను పక్కనపెట్టి అధికార పార్టీ కార్యకర్తలు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడం గ్రామీణ ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. గ్రామ సర్పంచులను తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమిత మైనట్లే, ప్రస్తుతం కూడా కొడంగల్ చుట్టూ అభివృద్ధి కేంద్రీకృతమవుతోందని ఆరోపించారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు సమాన ప్రాధాన్యతతో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని సమర్థంగా అమలు చేయకపోవడం రాజ్యాంగాన్ని అవమానించడమేనని అన్నారు. పార్టీ మారిన ప్రజాప్రతినిధులపై స్పీకర్ తక్షణ చర్యలు తీసుకోవా లని కోరారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ప్రాణహిత-చేవెళ్ల, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలను పూర్తి చేయడంలో నాయకులు విఫలమ య్యారని విమర్శించారు. అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు పరస్పరం దుర్భాషలాడడం సమాజానికి మంచిది కాదని, ప్రజలు కూడా సోషల్ మీడియాలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ముకుంద నాగేశ్వర్ సూచించారు.

# తెలంగాణ కేబినెట్‌లో అవకాశం ఇవ్వాలి

రాహుల్ గాంధీని కోరిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**పరిగి, మే 16 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర కేబినెట్‌లో రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం కల్పించాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కోరారు. ఇటీవల ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. రాష్ట్ర కేబినెట్‌లో ప్రస్తుతం మూడు ఖాళీలు ఉన్నాయని, రంగారెడ్డి జిల్లా నుంచి ఒక్కరికీ మంత్రి పదవి లేకపోవడం బాధాకరమని అన్నారు. గతంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి ముగ్గురు నుంచి ఆరుగురు వరకు మంత్రులు పనిచేశారని గుర్తుచేశారు. డీలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా తెలంగాణలో 44 అసెంబ్లీ, 8 పార్లమెంట్ స్థానాలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో రంగారెడ్డి జిల్లాకు మరింత ప్రాధాన్యం పెరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి మంత్రి పదవి అవసరమని అభిప్రాయపడ్డారు. తాను బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేశానని, పార్టీ అధికారంలోకి రావాలన్న లక్ష్యంతో నిరంతరం కృషి చేశానని తెలిపారు. తమ కుటుంబం మూడు తరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతోందని, నాలుగు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశానని చెప్పారు. 2014 తర్వాత కాంగ్రెస్ నుంచి గెలిచి పలువురు ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో చేరినా తాను మాత్రం పార్టీకి విధేయుడిగా కొనసాగానని స్పష్టం చేశారు. మూడు దశాబ్దాలుగా పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న తన సేవలను గుర్తించి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. తన మంత్రి పదవి అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాహుల్ గాంధీతో మాట్లాడి అవకాశం కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ కూడా తన సేవలను గుర్తించారని తెలిపారు.
మంత్రి పదవి విషయంపై రాహుల్ గాంధీ సానుకూలంగా స్పందించి పరిశీలిస్తామని చెప్పారని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వెల్లడించారు.

# శని జయంతి సందర్భంగా ప్రసన్న బాలాంజనేయ స్వామి దేవాలయంలో భక్తుల రద్దీ

**బోయిన్ పల్లి, మే 16 (ప్రజాజ్యోతి) :** ఓల్డ్ బోయిన్ పల్లి టీచర్స్ కాలనీలోని శ్రీ ప్రసన్న బాలాంజనేయ దేవాలయం, భవాని నగర్ దుర్గామాత ఆలయంలో శని జయంతి సందర్భంగా శనివారం భక్తులు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, శని దేవుడికి తైలాభిషేక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శని ప్రభావ నివారణ కోసం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిక్కిరిసిపోయింది. మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, శనివారం ఉదయం నుంచే భక్తుల స్పందన విశేషంగా ఉందని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ప్రసాదాల పంపిణీతో పాటు తాగునీరు, క్యూలైన్ల నిర్వహణను సక్రమంగా చేపట్టామని చెప్పారు. అమావాస్య శని జయంతి సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తులు శాంతియుతంగా పూజల్లో పాల్గొన్నారు.

# అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలి





## - మున్సిపల్ చైర్మన్‌కు సిపిఎం పార్టీ వినతి

**కొత్తూర్ మే 16 (ప్రజాజ్యోతి) :** పేద ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా స్వంత ఇంటి కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిజమైన అర్హులైన నిరుపేదలకు పారదర్శకంగా, రాజకీయ పక్షపాతం లేకుండా వెంటనే కేటాయించాలని ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎన్ రాజు పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్ మాట్లాడుతూ షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న నిరుపేద ప్రజలకు ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలని వారు విజ్ఞప్తిచేశారు అదేవిధంగా పట్టణంలో అనేకమంది పేద ప్రజల సంత ఇల్లు లేక అద్దె ఇంట్లో ఇబ్బందికర పరిస్తితులు జీవనం కొనసాగిస్తున్నారు ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిజమైన వారిని గుర్తించి పాదదర్శంగా కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నారని వారు ఉన్నారు

- రెండో విడత అర్హుల జాబితాను వెంటనే ప్రకటించాలి
- ఇండ్ల కేటాయింపులో అవినీతి, ఆలస్యం నివారించాలి
- నిరాశ్రయ పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలి
- ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి

"ఇల్లు ప్రతి పేద కుటుంబానికి హక్కు --- దానిని వెంటనే అమలు చేయాలి!" ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు లక్ష్మి కావాలి రాజు మహమ్మద్ బాబు పారిజాత మీనాజీ బేగం లలిత శ్రీలత అంజమ్మ అంగోత్ లక్ష్మి శ్రీకాంత్ ముఖిత్ సంతోష తదితరులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలను విజయవంతం చేయండి

- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మహాసభలను విజయవంతం చేయాలని టీడబ్లూజేఎఫ్ పిలుపు
- నేడు వికారాబాద్‌లోని క్లబ్ ఫంక్షన్ హాల్‌లో మహాసభ



**కొడంగల్ మే 16 ప్రజాజ్యోతి :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మహాసభలను విజయవంతం చేయాలని టీడబ్లూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పటేల్ వెంకట్ రామ్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం కొడంగల్ పట్టణంలో జిల్లా మహాసభల సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జిల్లా మహాసభలకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ మహాసభలలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రధానంగా చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేసేందుకు నిర్ణయాలు తీసుకునేందుకు మహాసభ ఉపయోగపడుతుందన్నారు. ఈ మాసభలలో గత కార్యక్రమాల సమీక్ష, భవిష్యత్ కార్యక్రమాల సమీక్షపై ప్రధానంగా చర్చించి, టిజెడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు, ఈమహాసభలకు జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వైద్య చికిత్స కోసం రూ.5 లక్షల విలువైన ఎల్‌ఓసిలు అందజేత

- బాధితులకు అండగా తెలంగాణ ప్రభుత్వం
- ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్ పల్లి, మే 16 (ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని సిఖ్ విలేజ్, పికెట్ ఫిషర్‌పుర ప్రాంతాలకు చెందిన అబ్దుల్ ఖాదిర్ అన్వర్, విశాల్‌లకు వైద్య చికిత్స నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం నుంచి మంజూరైన ఒక్కొక్కరికి రూ. 2,50,000 చొప్పున మొత్తం రూ. 5,00,000 విలువైన ఎల్‌ఓసీ పత్రాలను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం తన కార్యాలయంలో అందజేశారు. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు ప్రభుత్వం తరపున అందించిన ఈ సహాయం వారికి ఎంతో ఉపశమనంగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం పొందలేని పేద కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్, ఎల్‌ఓసీ వంటి పథకాల ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. బాధితులు త్వరగా కోలుకుని పూర్తి ఆరోగ్యంతో తమ సాధారణ జీవనాన్ని కొనసాగించాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆకాంక్షించారు.

# రోడ్డును ఆక్రమించి అక్రమ నిర్మాణాలు...

చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు..



**కుత్బుల్లాపూర్ మే 16 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండలో నిబంధనలను తుంగలో తొక్కి నిర్మాణదారులు అక్రమంగా రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. గుడ్ విల్ హోటల్ వెనుక నూతనంగా నిర్మిస్తున్న సదరు నిర్మాణదారుడు రోడ్డును ఆక్రమించుకొని దర్జాగా నిర్మాణం చేపడుతున్నాడు. ఇట్టి నిర్మాణంపై పలు దఫాలుగా అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న పాపను పోవట్లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా భవన నిర్మాణాన్ని చేపట్టిన నిర్మాణదారుడు అధికారులను సైతం పట్టించుకోకపోవడం శోచనీయం. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి రోడ్డు ఆక్రమించుకొని నిర్మాణం చేపడుతున్న భవన యజమానిపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా వెంటనే ఇట్టి నిర్మాణాన్ని తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## బ్రహ్మాదండి నాగేశ్వరరావు మంజుల ఆధ్వర్యంలో

# అమావాస్య అన్నదాన కార్యక్రమాలు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** ఎల్‌బీనగర్ పరిధిలోని మాధవ నగర్ కమిటీ హాల్లో అమావాస్య సందర్భంగా ఘనంగా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మాదండి నాగేశ్వరరావు, మంజుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అమావాస్య రోజున అన్నదానం చేయడం హిందూ సంప్రదాయంలో మహా పుణ్యకార్యంగా భావిస్తారని తెలిపారు. పితృదేవతలకు తర్పణాలు చేసి వారి ఆశీస్సులు పొందేందుకు భక్తులు భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ ప్రణీత్, ఉయ్యాల యాదయ్య గౌడ్, ముగుతాల విజయ్ గౌడ్, దీపక్ ముదిరాజ్, బి. వంశీ, శ్రావణి, వరుణ్, శిరీషతో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సుడా ఛైర్మన్

కరీంనగర్ టౌన్, మే 16 (ప్రజాజ్యోతి ) వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడి చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని సుడా ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో పన్నెండు లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేసిన సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా



అనేక మందిని సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకున్నామని అందరికీ అందుబాటులో ఉంటూ వివిధ సమస్యలతో వచ్చే వారి కోసం పనిచేస్తూ అనారోగ్య సమస్యలతో బాధపడి చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.రెండున్నర సంవత్సరాల క్రితం ప్రారంభించిన హెల్ప్ డెస్క్ ఎంతో మంది నిరుపేదలకు సహాయం చేయడానికి ఉపయోగపడుతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నానని ప్రజల దీవెన ఎల్లప్పుడు ఉండాలని కోరుకుంటున్నానని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.చెక్కులు పొందిన వారిలో తంగెళ్లపల్లి లచ్చయ్య,గొడుగు పద్మ,బూస రమేష్,సర్దార్ అమరదీప్ కౌర్,సాయిల్ల కొమురవ్వ,చెల్లోజు శివమని,ఉప్పరిపల్లి కనకవ్వ,సర్దార్ గుర్మిత్ సింగ్,తాడూరి అంజలి,సానియా సారహా,చీగిరి దుర్గమ్మ,కొత్త తిరుపతి,కలకుంట్ల రవీందర్ రావు,కల్లేపల్లి శ్రీకర్,బోడనపు రమాదేవి,లింగంపల్లి శంకరయ్య,ఎర్రోజు శ్రీనివాస్,మీర్జా వాజిద్ బేగ్,మీస కొమురయ్య,ఎడ్ల మల్లమ్మ తదితరులు ఉన్నారు.

## వడ్ల కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం

- కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ బెజ్జంకి మోహన్

రాయికల్, మే 16 (ప్రజా జ్యోతి) గ్రామంలోని వడ్లు కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్ సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యం తూకం, నిల్వలు, తరలింపు ప్రక్రియ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా



కొనుగోళ్లు వేగంగా నిర్వహించాలని సూచించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ బెజ్జంకి మోహన్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులు ఆందోళన చెందకుండా కొనుగోలు కేంద్రాల సిబ్బంది సహకారంతో ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి మహేష్, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బేతి మోహన్ రెడ్డి, కారోబార్ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు..ఉచిత వైద్య శిబిరం

గంగాధర మే 16: (ప్రజా జ్యోతి): మండలంలోని అచంపల్లి గ్రామంలో శనివారం ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో గట్టుభుత్కూరు పీహెచ్సి సబ్ సెంటర్ డా.శిరీష ఉపాధి హామీ కార్మికులకు రక్త & షుగర్ పరీక్షలు, నిర్వహించి ఎండ



తీవ్రత పై కార్మికులకు తగు సూచనలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ అరె తేజ శ్రీ – రాజా శేఖర్ కూలీలకు ఓఆర్ఎస్ మరియు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి స్వప్న, ఏఎన్ఎం సంపూర్ణ, ఆశావర్కర్ యమున, ఫీల్డ్ అసిస్టెంట్ రేణుకాదేవి పాలకవర్గం పాల్గొన్నారు

## నల్సా పథకాలపై అవగాహన

తేది : 16.05.2026
మానకొండూర్ (కరీంనగర్): జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ (నల్సా) పథకాలపై మానకొండూర్ మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో నేడు ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కే. రాణి గారి ఆదేశాల మేరకు, సభ్యులు మరియు న్యాయవాదులు ఏ. కిరణ్ కుమార్, పెరుక రంగయ్య పటేల్, చిట్టి చంద్రప్రకాష్ రెడ్డి లు మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులకు పలు న్యాయ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్సా రూపొందించిన సురక్షితమైన బాల్యం – సురక్షితమైన భవిష్యత్తు కోసం జాగృతి పథకం – 2025 కింద లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం 2012 (పోక్సో) మరియు మనుషుల అక్రమ రవాణా మరియు వాణిజ్య లైంగిక దోపిడీ బాధితుల పథకం – 2015 లో భాగంగా ప్రత్యేక




న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేసి చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. నేటి సమాజంలో పసిపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడానికి మరియు మహిళలను అక్రమ రవాణా కోరల నుండి రక్షించడానికి చట్టం అనే ఆయుధంతో సమస్యను అరికట్టడానికి జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ ప్రత్యేక పథకాలను తీసుకొచ్చిందని అన్నారు. చట్టం కేవలం పుస్తకాల్లో ఉంటే సరిపోదని అది సామాన్యులకు అండగా నిలబడినప్పుడే దానికి సార్థకత లభిస్తుందని వారు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా లభించే ఉచిత న్యాయ సహాయము, పరిహారము మరియు పునరావాస పథకాల గురించి వివరించారు. ఒక మహిళకు చట్టం తెలిస్తే ఆ కుటుంబం సురక్షితంగా ఉంటుందని, అదే మహిళా సంఘానికి చట్టం తెలిస్తే ఆ గ్రామమే రక్షణ కవచంలా మారుతుందని అన్నారు. మహిళలు ఆపదలో ఉన్నప్పుడు న్యాయ సహాయం కోసం 15100, మహిళా హెల్ప్లైన్ కోసం 1091, చైల్డ్ లైన్ హెల్ప్ కోసం 1098 నంబర్లు వినియోగించుకొని రక్షణ పొందవచ్చని తెలిపారు. సంస్థ సభ్యులు, న్యాయవాదులు పలు చట్టాలపై మహిళలకు దిశా నిర్దేశం చేస్తూ, మహిళలపై జరుగుతున్న దాడులను, దోపిడీని మౌనంగా భరించకుండా చట్టం అనే ఆయుధంతో తిప్పి కొట్టాలని వారు కోరారు. గ్రామాలలో న్యాయ చైతన్యం కోసం మహిళా సంఘాల ప్రతినిధులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ బాధితుల పక్షాన నిరంతరం నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ డి. రాజేందర్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లావణ్య, అకౌంటెంట్ రజిత, మండల పరిధిలోని మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గతపాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధికి నోచుకోని బతికేపెల్లి :మంత్రి అడ్లూరి

పెగడపెల్లి మే 16 ప్రజాజ్యోతి పెగడపెల్లి మండలం బతికేపల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం లో పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రి మాట్లాడుతు గత పాలకుల నిర్లక్ష్యం వలన అన్ని



రంగలో ఏనుకాపాడిందని తెలిపారు ప్రత్యేక నిధుల ద్వారా రోడ్లు డ్రైనేజీలు ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తా అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు ధర్మపురి నియోజక వర్గ ప్రజలు తనపై విశ్వాసం ఉంచి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు బాధ్యతగా పనిచేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు శనివారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికే పల్లి గ్రామంలో మంత్రి పర్యటించారు ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పెంట లక్ష్మీబాయి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గం లోని 149 గ్రామాల్లో బతికేపల్లి గ్రామానికి ఒక ప్రత్యేకత ఉందని మంత్రి తెలిపారు సుమారు 7వేల ఓటర్లు ఉన్న బతికే పల్లి గ్రామం గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధికి నోచుకోలేదని మంత్రి తెలిపారు తనపై నమ్మకం ఉంచి గెలిపించిన నియోజకవర్గ ఓటర్ల సమస్యలే పరిష్కారం ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని మంత్రి తెలిపారు
బతికే పల్లి గ్రామంలో రోడ్లు, మురుగు కాలువలు నిర్మాణంతో పాటు మహిళా సంఘాల భవన నిర్మాణం కుల సంఘాల భవన నిర్మాణాలతో పాటు పల్లె దవాఖాన మరియు ఇతర మౌలిక వసతులు కల్పనకు తన వంతుగా సహకరిస్తానని మంత్రి వివరించారు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా నిధులు కేటాయించి బతికేపల్లి అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి ఈ సందర్భంగా గ్రామస్తులకు హామీ ఇచ్చారు

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

రాయికల్, మే 16 (ప్రజా జ్యోతి) ప్రభుత్వ పాఠశాలల్లోనే శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని నాణ్యమైన విద్య అందుతుందని ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమనాతి లక్ష్మయ్య అన్నారు.శనివారం రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలో విద్యా వారోత్సవాలు బడిబాట కార్యక్రమంలో భాగంగా నల్లగుట్ట వద్ద పనులు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల వద్దకు వెళ్లి తమ పిల్లలను ఆలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య బోధన ఉచితంగా అందిస్తున్నామని, పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు అందిస్తున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజనం,ఉచిత పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్ లు విద్యా కానుకల ద్వారా విద్యార్థులకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ఆంగ్ల మాధ్యమంలో విద్య అందుతుందన్నారు.



ప్రాథమిక విద్య నుండే నైతిక విలువలు, సృజనాత్మకత మరియు ఆంగ్ల మధ్యమ బోధనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ మాజీ చైర్మన్ నల్లాల శేఖర్,ఉపాధ్యాయులు కురిమిళ్ళ నరేష్,నాయకులు దిండిగాల రామస్వామి గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ కనికరపు లక్ష్మణ్, మేట్లు,ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## చింతగట్టు గ్రామంలో రాకేష్ స్థూపం కూల్చివేత ఖండనీయం: విరసం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య

పెద్దపల్లి, ప్రతినిధి మే 16 ప్రజా జ్యోతి; తెలంగాణ రాష్ట్రంలోని చింతగట్టు గ్రామంలో రాకేష్ జ్ఞాపకార్థం నిర్మించిన స్థూపాన్ని అడ్డుకొని కూల్చివేయడాన్ని విప్లవ రచయితల సంఘం



(విరసం) ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య తీవ్రంగా ఖండించారు. గత సంవత్సరం మే 21న మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి బసవరాజుతో పాటు అమరుడైన రాకేష్ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు తమ ఇంటి వద్ద నిర్మించుకున్న స్థూపాన్ని శుక్రవారం ఉదయం అధికారులు కూల్చివేయడం అప్రజాస్వామిక చర్య అని ఆయన పేర్కొన్నారు. అలాగే కుటుంబ సభ్యులను అక్రమంగా అదుపులోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ, వారిని వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాకేష్ మృతదేహాన్ని కూడా కుటుంబ సభ్యులకు అప్పగించకుండా ఇతర రాష్ట్ర ప్రభుత్వం వేధించిందని, ఇప్పుడు తమ కుమారుడి జ్ఞాపకార్థం నిర్మించుకున్న స్థూపాన్ని కూల్చివేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ఆ కుటుంబాన్ని మానసికంగా వేధిస్తోందని బాలసాని రాజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జానారెడ్డి హోం మంత్రిగా ఉన్న సమయంలో సొంత స్థలాల్లో నిర్మించుకున్న స్థూపాలను తొలగించబోమని హామీ ఇచ్చి అమలు చేసిందని గుర్తు చేశారు. అదే విధంగా ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం కూడా తిరిగి స్థూప నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ఇలాంటి కక్షసాధింపు ధోరణిని వెంటనే నిలిపివేయాలని విప్లవ రచయితల సంఘం ఉమ్మడి కరీంనగర్ శాఖ తరపున బాలసాని రాజయ్య డిమాండ్ చేశారు.

## పారిశుధ్య కార్మికుడు గుండేటి కొమురయ్యకు ఘన నివాళి

### మున్సిపల్ ఛైర్మన్ నూగిళ్ల మల్లయ్య

పెద్దపల్లి ప్రతినిధి, మే 16 ప్రజా జ్యోతి; గత కొన్ని సంవత్సరాలుగా పెద్దపల్లి గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీ వరకు పారిశుధ్య కార్మికునిగా సేవలందించి పదవీ విరమణ పొందిన గుండేటి కొమురయ్య అనారోగ్య కారణాలతో నిన్న మరణించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన పార్థివ దేహానికి పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పూలమాల వేసి ఘన



నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కొమురయ్య మున్సిపల్ పరిధిలో పారిశుధ్య సేవలను నిబద్ధతతో నిర్వహించి ప్రజల మన్ననలు పొందారని ఛైర్మన్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈర్ల స్వరూప సురేందర్, నాయకులు అక్కపాక తిరుపతి, కన్నూరి అంజి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల ధర్నా

ఇల్లంతకుంట మే 16(ప్రజజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతరంగ్రమంలో ధాన్యం కొనుగోలు చేయాలని అనంతారం–ఇల్లంతకుంట ప్రధాన రహదారిపై రైతులు రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. రైతులు పండించిన వడ్ల బస్తాలతో రోడ్డుపై రైతులు నిరసన తెలుపడంతో.. వాహనదారుల కు ఇబ్బందిగా ఉంది. ఈ సందర్భంగా రైతుల మాట్లాడుతూ లారీల కొరత వల్ల.. వడ్లు తూకం వేయడానికి ఇబ్బంది కలుగుతుందన్నారు. ట్రాక్టర్ ద్వారా ధాన్యం



బస్తాలు తరలిస్తే.. రైస్ మిల్ల వద్ద నాలుగు రోజుల పాటు ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు ప్రక్రియన వేగం వంత చేయాలని వేడుకున్నారు. ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్, తన సిబ్బందితో కలిసి రైతులతో మాట్లాడి ఆందోళన విరమింప చేశారు

## డెంగ్యూ వ్యాధి పై అవగాహన ర్యాలీ

చొప్పదండి మే 16( ప్రజా జ్యోతి): చొప్పదండి సామాజిక ఆరోగ్య కేంద్రం లో జాతీయ డెంగ్యూ వ్యాధి దినోత్సవం సందర్భంగా శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎడిస్ ఈజిప్ట్ అనే దోమ కాటు వలన డెంగు వ్యాధి సోకుతోందని, దోమలు పుట్టకుండా, దోమల కుట్ట కుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని వక్తలు అన్నారు. డెంగి ముప్పు అరికట్టాలంటే అవగాహన,తగిన జాగ్రత్తలతోనే సాధ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ శ్రీ కీర్తన,డాక్టర్ సురేందర్, డాక్టర్ రమణారావు, కమ్యూనిటీ హెల్త్ అధికారి వెంకటస్వామి, సూపర్వైజర్లు జి.శ్రీదేవి, జాకీర్ హుస్సేన్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

గంగాధర మే 16: (ప్రజా జ్యోతి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించి, రైతులకు అవగాహన సదస్సు కల్పించారు. జగిత్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ, పొలస నుండి విచ్చేసిన నేల విభాగ శాస్త్రవేత్త డాక్టర్. రవి హాజరై మాట్లాడుతూ.. నేల ఆరోగ్యంగా ఉంటే పంట దిగుబడి బాగుంటుంది అని, కావున రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడాలని వివరించారు. అలాగే యూరియా వాడకాన్ని తగ్గించి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని, జీవన ఎరువులు వాడాలని రైతులకు సూచించారు. మండల వ్యవసాయ అధికారి ఆర్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ రైతులు వరి సన్న రకాల సాగుపై దృష్టి సారించాలని, రైతులకు సన్న రకాల సాగు ప్రోత్సాహంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా గంగాధర మండల డీలర్లకు వరి సన్న రకాల లను అందుబాటులో ఉంచాలని వరిసన్న రకాల సాగు ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి – రాజన్న, వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య, వంశీధర్ గౌడ్, గోపీచంద్ , గంగాధర మండల ఎరువుల డీలర్లు, రైతులు పాల్గొన్నారు.



## "రైతు చెమటకు గౌరవం.. ప్రతి గింజకు ప్రభుత్వం భరోసా"

### ..పెద్దపల్లిలో వరి, మక్కల కొనుగోళ్లపై ప్రభుత్వ విప్ విజయరమణరావు

పెద్దపల్లి, ప్రతినిధి మే 16 ప్రజా జ్యోతి; పెద్దపల్లి నియోజకవర్గంలో రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్పష్టం చేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం, మక్కల కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడి కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత అధికంగా ఉండటంతో పాటు హమాలీల కొరత కూడా కొంత మేర ఉందన్నారు. అయినప్పటికీ ఐకేపీ, సింగిల్ విండో సొసైటీల ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సీజన్‌లో సుమారు నాలుగున్నర లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి నమోదైనట్లు సివిల్ సప్లై అధికారులు అంచనా వేస్తున్నారని పేర్కొన్నారు.
మే 25వ తేదీ నాటికి మూడున్నర లక్షల టన్నుల వరి ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని వెల్లడించారు. అధిక ఎండల కారణంగా మిల్లులకు ధాన్యం తరలింపులో కొంత ఆలస్యం జరుగుతున్నప్పటికీ రైతులు ఆందోళన చెందవద్దన్నారు.
నియోజకవర్గంలోని 11 కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోళ్లు కొనసాగుతున్నాయని, మక్కల రైతులు కూడా ధైర్యంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం మక్కలకు క్వింటాల్‌కు రూ.2400 మద్దతు ధర ఇస్తోందని తెలిపారు. గన్నీ సంచులు కొనుగోలు చేసిన రైతులకు ఒక్కో సంచికి రూ.21 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుందని, ఆ మొత్తాన్ని సెంటర్ ఇన్‌చార్జ్ నిర్వహణ ఖాతాలో జమ చేసి రైతులకు అందజేస్తారని వివరించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి కటింగ్ లేకుండా రైతులకు న్యాయం చేస్తున్నామని విజయరమణరావు



పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు అందరికీ తెలుసని, ప్రస్తుతం కటింగ్ లేకుండా కొనుగోళ్లు జరుగుతుండటాన్ని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక రాజకీయ విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. రైతులు అలాంటి ప్రచారాలను నమ్మవద్దని కోరారు.
ఇప్పటికే 60 శాతం వరి ధాన్యం కొనుగోలు పూర్తయ్యిందని, మిగిలిన 40 శాతం కొనుగోళ్లు వచ్చే 15 రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. అకాల వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు ధాన్యం, మక్కలు తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను గౌరవించాలి

- బైబిల్ ఓపెన్ యూనివర్సిటీ ఇండియా యూనివర్సల్ అడిషనల్ డిప్యూటీ డైరెక్టర్ రాంబాబు



**చింతకాని మే 16 ప్రజాజ్యోతి ప్రతినిధి** :మండల కేంద్రంలోని క్రైస్ట్ చర్చి ఆధ్వర్యంలో వేసవి కాలంలో విబివిఎస్ బైబిల్ తరగతులు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రదర్ డి రాంబాబు హాజరై వారు మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రులు పట్ల గౌరవంగా ఉండాలని తెలియజేస్తూ చిన్ననాటి నుంచి తల్లిదండ్రులు మనకి ఎంతో ప్రేమతో,బాధ్యతతో, మనల్ని పెంచారని మనం తల్లిదండ్రులకి కృతజ్ఞతలు తెలపాలని, వారిని మంచిగా చూసుకోవాలని వృద్ధాప్యంలో వారికి తోడుగా ఉండాలని పిల్లలకు తెలియజేశారు. జీవితంలో తల్లిదండ్రులు స్నేహితులు, ప్రాముఖ్యంగా జీవితంలో ఉంటారని తల్లిదండ్రులని స్నేహితులని మనకిచ్చిన దేవునికి ఎల్లప్పుడూ కృతజ్ఞతలు తెలియజేయాలని వివరించారు . అనంతరం పిల్లలకి ఆరోగ్యకరమైన ఆహారం అందించి,పాటలు,ఆటలు నేర్పించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్స్ బ్రదర్ వేముల ఆకాష్, జంగాల ప్రకాష్, సంఘ పెద్దలు వేముల శ్రీనివాసరావు,బ్రదర్ బోట రత్నాకర్, సండే స్కూల్ టీచర్ అనిత సంఘ సభ్యులు గుండెపోగు నరేష్, వేర్పుల అనిల్ కుమార్,గంటెల కిరణ్, వేముల సతీష్,వేముల కిషోర్,తలారి గోపి, తుడుం అరుణ,వేముల సుగుణ,పద్మ, జంగాల నిర్మల, యవనస్తులు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పలాస
# ఎమ్మెల్యే గౌతు శిరీష జన్మదిన వేడుకలు

- సత్తుపల్లిలో పేదలకు అన్నదానం
- చీపు నరసింహ గౌడ్ పర్యవేక్షణలో నిరుపేదలకు అన్న వితరణ





**సత్తుపల్లి మే16(ప్రజా జ్యోతి)** పలాస నియోజకవర్గ శాసనసభ్యురాలు గౌతు శిరీష జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలో సత్తుపల్లిలో యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శిరీష జన్మదినం సందర్భంగా పట్టణంలోని నిరుపేదలు, యాచకులు, అనాథలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఫౌండేషన్ ప్రతినిధి చీపు నరసింహ గౌడ్ స్వయంగా ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించి, వందలాది మందికి అన్న వితరణ చేశారు. భోజనంతో పాటు మంచినీరు అందించి పేదల ఆకలి తీర్చారు. ఈ సందర్భంగా యువ భారత్ శక్తి ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై, నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆమెకు ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకుని సేవా దృక్పథంతో అన్నదాన కార్యక్రమం చేపట్టి ఉదారత చాటుకున్న చీపు నరసింహ గౌడ్‌కు ఫౌండేషన్ సభ్యులకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు పోకుండా సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించడం అభినందనీయమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఈడ వేణు. పామర్తి అశ్రీత్.పరసా గోపి. పరసా చందు.అర్చన సురేష్. ఏకుల నాగార్జునఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరస్తుడిని
# అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఆన్లైన్‌లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 18 లక్షల రూపాయలు మోసం చేసిన కేసులలో ఇద్దరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రశీ లోని వెస్ట్ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం లో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునిల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన ప్రైవేట్ ఉద్యోగికి వాట్సాప్ లో పరిచయం అయి ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 18 లక్షలు రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో వివిధ కేసులలో నిందితుడు గా ఉన్న అక్కౌంట్ హోల్డర్ అయిన సింగంశెట్టి సురేష్ , వయస్సు 32 సం: లు ను వెస్ట్ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డి. ఎస్పీ, సిహెచ్ .ఆర్ .వి . ఫణిందర్ గారిని మరియు అట్టి టాస్క్ లో పాల్గొన్న ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భూక్యా రవి కుమార్ , ఎస్సై లు రశీజిత్ కుమార్ , విజయకుమార్ లను,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస రావు ,కానిస్టేబుల్స్ భాను మూర్తి కృష్ణ ప్రసాద్ ,నాగేశ్వరావ్ మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బం దిని ఖమ్మం సిపి సునీల్ దత్, అభినందించారు.

# నిరుపేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం





**ఇల్లందు, మే 16, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలతో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వంలో నిరుపేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని, రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఉండడానికి ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర దానియల్ అన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు శనివారం మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు దఫాలుగా ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేయడం జరుగుతుందని, నాలుగు విడతల్లో ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లను పూర్తి నాణ్యతతో లబ్ధిదారులు దగ్గరుండి పనులను పూర్తి చేసుకోవాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోళ్ళ సూర్యం, 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్, 20 వార్డు కౌన్సిలర్ ఎండి జాఫర్, మాజీ వార్డు కౌన్సిలర్ అంకెపాక నవీన్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ కుమార్ పాసి, మాదాసు సుమన్, ఆలేటి చిన్ని, పోట్ల శ్రీను, కోలపురి ఝాన్సీ, తోకల అశోక్, దోరేపల్లి మమత, రాజు, బమాండ్ల రమేష్, శ్రీకాంత్, నాయిని వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్డ్ సర్వేయర్లకు
# భవిష్యత్తులో విస్తృత ఉపాధి అవకాశాలు కల్పిస్తాం

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- భూ భారతీ పోర్టల్ మ్యాపింగ్, రిజిస్ట్రేషన్ల ద్వారా సర్వేయర్లకు ఆదాయం వచ్చే అవకాశాలు
- రీ సర్వే కార్యక్రమాల్లో అవసరాన్ని బట్టి లైసెన్స్ సర్వేయర్లను వినియోగిస్తాం
- లైసెన్స్ సర్వేయర్లతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** లైసెన్స్ సర్వేయర్లకు భవిష్యత్తులో విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి లైసెన్స్ సర్వేయర్లతో పలు అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా లైసెన్స్ సర్వేయర్లు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చి తమకు శిక్షణ, అప్రెంటిస్‌షిప్ పూర్తి చేసిన తర్వాతే లైసెన్స్‌లు జారీ చేశారని తెలిపారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం భూ భారతీ పోర్టల్ మ్యాపింగ్ ప్రక్రియ అమలులోకి వచ్చిందని, తిరుమలాయపాలెం మండలంలో రీ సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆ ప్రక్రియలో కొంతమంది లైసెన్స్ సర్వేయర్లను వినియోగిస్తున్నామని,భవిష్యత్తులో భూముల కొనుగోలు, రిజిస్ట్రేషన్ల సమయంలో మ్యాపింగ్ విధానం అమలులోకి వస్తుందని, కూసుమంచి గ్రామంలో పైలట్ ప్రాజెక్టుగా ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు.రానున్న రోజుల్లో అన్ని గ్రామాల్లో అమలు చేస్తామని, దీంతో లైసెన్స్ సర్వేయర్లకు పని, ఆదాయం లభిస్తాయని పేర్కొన్నారు.ప్రభుత్వం ఉపాధి అవకాశాల కల్పనపై సానుకూలంగా ఉందని,దీనికి కొంత సమయం అవసరమని తెలిపారు. రీ సర్వే సమయంలో అవసరాన్ని బట్టి లైసెన్స్ సర్వేయర్లను వినియోగిస్తామని రిజిస్ట్రేషన్ల సమయంలో కూడా ఆదాయం వచ్చే అవకాశాలు ఉంటాయని చెప్పారు. ప్రైవేట్ వ్యక్తులు సర్వేలు చేయించుకున్నా కూడా సర్వేయర్లకు ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. వ్యవస్థ పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చిన తర్వాత లైసెన్స్ సర్వేయర్లకు క్రమంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.సర్వే ఫీజుల పెంపు అనేది జిల్లా స్థాయిలో తీసుకునే నిర్ణయం కాదని, ప్రభుత్వం నిర్ణయించాల్సిన అంశమని కలెక్టర్ తెలిపారు. లైసెన్స్ సర్వేయర్ సేవలు అవసరాన్ని బట్టి ఉండే సేవలని చెప్పారు. ప్రస్తుతం రోజుకు 500 నుంచి 600 వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, భవిష్యత్తులో క్రమంగా రెగ్యులర్ పని వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి మండలంలో నెలకు సగటున 200 నుంచి 250 వరకు లావాదేవీలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో ప్రతి లైసెన్స్ సర్వేయర్‌కు వారి పనిని బట్టి ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు.లైసెన్స్ సర్వేయర్లు ఇచ్చిన వినతులను ప్రభుత్వానికి పంపిస్తామని, కొన్ని విధాన పరమైన నిర్ణయాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఫీల్డ్‌లో ఎవరైనా తప్పులు చేస్తే వారి లైసెన్స్ రద్దు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో లైసెన్స్ సర్వేయర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా డెయిరీ అమలుకు
# సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- నిధులు వృథా కాకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలి
- గ్రామ, మండల స్థాయిలో మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు సమాంతరంగా చేపట్టాలి
- ఉపాధి హామీ ద్వారా మౌలిక సదుపాయాల పనులకు వెంటనే పరిపాలనా అనుమతులు పొందాలి
- ఇందిరా మహిళా డెయిరీపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమం అమలుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి ప్రతి శాఖకు కేటాయించిన లబ్ధిదారుల లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ విడుదల అనంతరం అందుబాటులో ఉన్న నిధుల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, పశువుల యూనిట్ల గ్రౌండింగ్‌కు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమానికి సంబంధించి బడ్జెట్ త్వరగా విడుదలయ్యేలా ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, మైనారిటీ శాఖల ఉన్నతాధికారులతో జిల్లా కలెక్టర్ ఫోన్ ద్వారా మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరారు. విడుదలైన నిధులు సక్రమంగా వినియోగం అయ్యేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని,యూనిట్లు నిర్దేశిత కాల వ్యవధిలో గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిధులు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమానికి అవసరమైన గ్రామ స్థాయి, మండల స్థాయి మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను సమాంతరంగా చేపట్టాలని, దీనిపై సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులకు అవసరమైన పరిపాలనా అనుమతులు వెంటనే పొందాలని సూచించారు.కొంతమంది లబ్ధిదారులకు అవసరమైన పశువుల షెడ్ల నిర్మాణాలను ఉపాధి హామీ క్రింద పరిగణనలోకి తీసుకుని, వాటిని నిర్ణీత సమయంలో పూర్తి చేసే విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పశువుల షెడ్ల నిర్మాణానికి ప్రారంభంగా వినియోగిస్తున్న డీఎంఎఫ్‌టీఈ నిధులను, ఉపాధి హామీ నిధులు మంజూరైన తర్వాత తిరిగి జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో సభ్యులకు మంజూరైన పశువుల షెడ్ల నిర్మాణాలకు సంబంధించి, ఆసక్తి చూపిస్తూ ముందుండి పనులు చేపట్టే లబ్ధిదారులను ఎంపీడీవోలు గుర్తించాలని ఆదేశించారు. ఫీల్డ్ స్థాయిలో ఇప్పటికే పనులు ప్రారంభమైన లబ్ధిదారుల కోసం అవసరమైన అంచనాలను వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. ప్రగతిశీల లబ్ధిదారులకు పనులు ప్రారంభించేందుకు అడ్వాన్స్ మొత్తాన్ని అందించి, అనంతరం ఉపాధి హామీ నిధులు వచ్చిన తర్వాత ఆ మొత్తాన్ని తిరిగి జమ చేసే విధానాన్ని పారదర్శకంగా,ఖచ్చితంగా పర్యవేక్షించాలని అధికారులకు తెలిపారు.పశువుల షెడ్ల నిర్మాణం పటిష్టంగా,నాణ్యతతో ఉండేలా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అర్హులైన లబ్ధిదారులకు సోలార్ వ్యవస్థ ఏర్పాటును కూడా చేపట్టాలని ఆదేశించారు. రెడ్కో అధికారులతో సమన్వయం చేసుకుని అర్హతలను పరిశీలించాలని సూచించారు. సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు సాధ్యమైన ప్రాంతాలను సాంకేతికంగా పరిశీలించి,అనుకూల ప్రాంతాల్లోనే పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా డెయిరీ వచ్చే రెండు సంవత్సరాల్లో పూర్తిస్థాయి స్వయం సమృద్ధి సాధించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.ప్రతి బీఎంసీ వద్ద బ్రేక్ ఈవెన్ సాధించేందుకు రోజుకు ఎంత లీటర్ల పాలు సేకరించాల్సి ఉంటుందో అంచనా వేసి, ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు.డెయిరీ స్థిరత్వం కోసం ఎంత మేర పాలు సేకరించాలి, సేకరించిన పాలను ఎక్కడ విక్రయించాలి అనే అంశాలపై పూర్తి స్థాయి కార్యాచరణ ప్రణాళికను వచ్చే మంగళవారం లోగా సమర్పించాలని ఆదేశించారు.గరిష్టంగా 10 రోజుల ఆపరేషనల్ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకొని ఆర్థిక ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి 10 రోజులకు వ్యాపారం ద్వారా నిధులు అందే విధంగా ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌పై స్పష్టమైన ప్రణాళిక ఉండాలని తెలిపారు.ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణలో ఆదాయం,వ్యయం,పాల సేకరణ, మార్కెటింగ్, తదితర అంశాలపై సమగ్ర కార్యాచరణను పకడ్బందీగా రూపొందించాలని అధికారులను ఆదేశించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ అధికారులు చొరవతో పనిచేసి కేటాయించిన బడ్జెట్ సమయానికి విడుదలై, సక్రమంగా వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఒ శ్రీరామ్, సిపిఓ శ్రీనివాస్, బిసి అభివృద్ధి అధికారి జి.జ్యోతి,ఇంచార్జీ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, జిల్లా మైనారిటీ అభివృద్ధి అధికారి ముజాహిద్, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి పురంధర్,పంచాయతీ రాజ్ ఈఈ మహేష్,విజయ డెయిరీ డిడి కె.రవి కుమార్, డిఆర్డిఓ ఏపిడి జయశ్రీ, వ్యవసాయ శాఖ ఏడిఏ ఎస్. విజయ్ చంద్ర, ఏపిఎంలు, ఎంపీడీఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ స్థాయి విద్యను
# ప్రభుత్వ పాఠశాలల్లో అందించడమే ప్రభుత్వ ధ్యేయం





**చింతకాని మే 16 ప్రజాజ్యోతి ప్రతినిధి** :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సారథ్యంలో విద్యాశాఖకు పెద్దపీట వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలతో విద్యా రంగాన్ని బలోపేతం చేస్తోంది. ప్రగతి పాలన -- ప్రజాపాలనలో భాగంగా మండల కేంద్రమైన చింతకాని రైతు వేదికలో విద్యా వారోత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించరు. ఈ సభకు మండల విద్యాశాఖ అధికారి రామారావు అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథిగా ఎఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తూ ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నదని పేర్కొన్నారు. ఒకప్పుడు ఉన్నత వర్గాల ప్రజలు మాత్రమే కార్పొరేట్ విద్యను పొందగలిగేవారని, ఇప్పుడు పేద ప్రజల పిల్లలకు కూడా కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలల ద్వారానే అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం, ఉచిత యూనిఫాంలు, ఉచిత పాఠ్యపుస్తకాలు అందించడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తోందని తెలిపారు. అదేవిధంగా రానున్న విద్యా సంవత్సరంనుంచి విద్యార్థులకు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని కూడా అమలు చేయనున్నట్లు వెల్లడించారు.పేద పిల్లల విద్యాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయాలు తెలంగాణలో విద్యా రంగానికి కొత్త దిశానిర్దేశం చేస్తున్నాయని సభలో పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో చింతకాని తహసీల్దార్ బాబ్జి ప్రసాద్ , ఎంపీడీవో శ్రీనివాసరావు ,ఎస్సై వీరేందర్ ,చింతకాని సర్పంచ్ కిలార్ మనోహర్, నాగులవంచ హెచ్‌ఎం కనపర్తి వెంకటేశ్వర్లు, కొదుమూరు హెచ్‌ఎం వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల సర్పంచులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.మండల స్థాయిలో మరియు జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులను ఘనంగా సన్మానించి, మెమెంటోలు అందజేయడం జరిగింది. విద్యార్థుల కృషిని అభినందిస్తూ వారి భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా బాలగాని



**ఇల్లందు, మే 16, ప్రజాజ్యోతి:** బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా బిజెపి ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపికృష్ణ గౌడ్ ను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి నియమించారు. శనివారం బాలగాని గోపికృష్ణ గౌడ్ మాట్లాడుతూ గతంలో బిజెపి పార్టీ నిర్ణయం మేరకు ప్రతి ఒక్క కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో తన వంతు పాత్ర పోషించానని తెలిపారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనను ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సహకరించిన పార్టీ పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# త్రిభాషా సూత్రం తప్పనిసరి

**మొదటిపేజీ తరువాయి..**

విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ.. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా జులై నుంచి ఒక పరివర్తన ప్రక్రియ ద్వారా దీనిని అమలు చేయనున్నారు. కొత్త నిబంధన ప్రకారం విద్యార్థులు అభ్యసించే మూడు భాషల్లో కనీసం రెండు భాషలు కచ్చితంగా స్థానిక భారతీయ భాషలై ఉండాలి. ఒకవేళ విద్యార్థులు ఫ్రెంచ్, జర్మన్ వంటి విదేశీ భాషలను చదవాలనుకుంటే.. మిగిలిన రెండు భాషలు భారతీయ భాషలైనప్పుడు మాత్రమే దానికి అనుమతి ఉంటుంది. లేదా విదేశీ భాషను 4వ అదనపు భాషగానూ ఎంచుకోవచ్చు. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు గానూ ఈ




నూతన విధానంలోని మూడో భాషకు 10వ తరగతిలో బోర్డు పరీక్ష ఉండదు. స్కూల్ స్థాయిలోనే ఇంటర్నల్ అసెస్‌మెంట్ ద్వారా దీనికి మార్కులు లేదా గ్రేడులు ఇస్తారు. అయితే ఇందులో పాస్ కావడం మాత్రం తప్పనిసరి. మిడిల్ స్టేజ్(మిడిల్ స్కూల్), సెకండరీ స్టేజ్ చదువుల మధ్య లాంగ్వేజ్ స్కిల్స్, గ్రామర్, రీడింగ్ కాంప్రహెన్షన్ వంటి అంశాలలో 75 నుంచి 80 శాతం వరకు పోలికలు ఉంటాయని బోర్డు పేర్కొంది. అందువల్ల ప్రస్తుతానికి 9వ తరగతి విద్యార్థుల కోసం ఎన్‌సీఈఆర్‌టీ రూపొందించిన 6వ తరగతి స్థాయి పాఠ్య పుస్తకాలనే ఉపయోగించనున్నారు. ఈ పుస్తకాలతో పాటు స్థానిక, రాష్ట్ర స్థాయి సాహిత్యానికి సంబంధించిన కథలు, కవితలను కూడా సిలబస్‌కు అదనంగా చేర్చాలని స్కూళ్లను ఆదేశించింది. దీనికి సంబంధించిన పూర్తి గైడ్‌లైన్స్‌ను 2026 జూన్ 15 నాటికి సీబీఎస్‌ఈ విడుదల చేయనుంది. జులై 1లోపు 19 అధికారిక భారతీయ భాషలకు సంబంధించిన 6వ తరగతి ఖీ3 పాఠ్య పుస్తకాలను బోర్డు అందుబాటులోకి తీసుకురానుంది. తాజా నిర్ణయంతో భారతీయ భాషలను ప్రవేశపెట్టడం వల్ల స్కూళ్లలో అర్హులైన ఉపాధ్యాయుల కొరత ఏర్పడే అవకాశం ఉందని బోర్డు గుర్తించింది. దీని కోసం పాఠశాలలకు కొన్ని కీలకమైన మినహాయింపులు, ప్రత్యామ్నాయ మార్గాలను సూచించింది.

## జవహర్ నగర్ చోరీ కేసును ఛేదించిన పోలీసులు

హైదరాబాద్,మే16(ప్రజాజ్యోతి): సికింద్రాబాద్‌లోని జవహర్‌నగర్‌లో జరిగిన చోరీ కేసును పోలీసులు ఛేదించారు. వృద్ధ దంపతులను కట్టేసి ఇంట్లో చోరీ చేసిన నేపాలీ ముఠాలో కీలక నిందితులను అరెస్ట్ చేశారు. ఈ నెల 12న జరిగిన చోరీలో నేపాలీ దంపతులు మమత, రమేశ్‌తోపాటు సబీనాను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి బంగారం, వెండి, నగదును స్వాధీనం చేసుకున్నారు. 8 మంది నేపాలీ ముఠా సభ్యులు చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసు వివరాలను మల్కాజ్‌గిరి సీపీ సుమతి మీడియాకు వెల్లడించారు. ఈ చోరీ కేసును 250కి పైగా సీసీటీవీ ఫుటేజీలను విశ్లేషించడంతో లభించిన క్లూస్ ఆధారంగా 72 గంటల్లో ఈ కేసును ఛేదించినట్లు మల్కాజ్‌గిరి సీపీ సుమతి వెల్లడించారు. పక్కా ఎ÷-లాన్‌తో ఇంట్లోకి ప్రవేశించి చోరీకి తెగబడిన ఈ ముఠాలో నలుగురిని అరెస్టు చేశామని, మిగతా వారి కోసం గాలిస్తున్నట్లు చెప్పారు. మీనా అలియాస్ మమత పుట్టిన రోజు వేడుకల కోసం మిగతా వారు వచ్చారని యజమానులను నమ్మించి.. వృద్ధ దంపతులను కట్టేసి ఈ ముఠా చోరీకి పాల్పడిందని వివరించారు. ఇకపై ఇంటి యజమానులు ఎవరైనా పనిలో పెట్టుకొనేవారి వివరాలను తాము రూపొందించిన యాప్‌లో నిక్షిప్తం చేయాలని సుమతి సూచించారు. జవహర్‌నగర్‌లోని కౌకూర్ గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో విశ్రాంత ప్రొఫెసర్ మురళీధర్ మోహన్ (68), భార్య డాక్టర్ విజయలక్ష్మి (58) నివాసం ఉంటున్నారు. నమ్మకంగా పనికి కుదిరిన నేపాలీ దంపతులు పుట్టిన రోజు వేడుకలు చేసుకుంటామని చెప్పారు. యజమాని ఇంట్లో చోరీ చేసేందుకే నేపాలీ వాళ్లను మమత, రమేశ్ రప్పించారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**ప్రతి ఇంటికి బీఎల్‌వో చేరుకొని పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలి**

**నిజమైన ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ కార్యక్రమం, మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను సమన్వయం చేసుకుని మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఎస్ఐఆర్ షెడ్యూల్ ప్రకారం జూన్ 15 నుండి 24 వరకు సన్నాహక చర్యలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కాలంలో బీఎల్ఓ లు, ఎన్నికల సిబ్బందికి ఎస్ఐఆర్‌పై పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి బీఎల్ఓకు ఎస్ఐఆర్ నిబంధనలు, విధి విధానాలు, ఫీల్డ్ వెరిఫికేషన్ విధానం, ఫారాల నిర్వహణపై పూర్తి




అవగాహన, పట్టు ఉండేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శిక్షణ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించాలని ఆదేశించారు.ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి అర్హమైన ఓటరుని గుర్తించి జాబితాలో చేర్చాలని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా సిద్ధం చేసే ముందు ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, కొత్త క్లెయిమ్‌లు,దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తుపై ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించాలని,ఎటువంటి ఫిర్యాదును నిర్లక్ష్యంచేయరాదని సూచించారు.జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ జరుగుతుందని,సెప్టెంబర్ 28 వరకు వాటి పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట్లు పేర్కొన్నారు.మ్యాపింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు, వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ గత వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో మంచి పురోగతి సాధించామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఇచ్చిన అన్ని సూచనలను అధికారులు పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు.ప్రజల వద్ద నివాస ధ్రువీకరణకు సంబంధించిన ధ్రువపత్రాలు లేని సందర్భాల్లో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం వ్యవహరించాలని సూచించారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో స్థానిక పరిస్థితులపై పూర్తి అవగాహన, పట్టు ఉన్న సమర్థులైన బీఎల్‌వోలను నియమించాలని ఆదేశించారు.ఏ ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా అత్యంత జాగ్రత్తగా పనిచేయాలని తెలిపారు. అన్ని బీఎల్‌వోలకు పూర్తిస్థాయి శిక్షణ అందించాలని, క్షేత్రస్థాయిలో ప్రజలతో మాట్లాడే సమయంలో ఎవరూ నిర్లక్ష్యంగా లేదా అనవసర వ్యాఖ్యలు చేయరాదని స్పష్టం చేశారు.ఏదైనా ఓటరు పేరు జాబితాలో లేకపోతే అందుకు గల కారణాన్ని స్పష్టంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం యొక్క ప్రధాన అజెండా అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా చూడటమేనని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రతి అభ్యంతరం,క్లెయిమ్, దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పూర్తిస్థాయిలో పరిశీలించి పారదర్శకంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.బీఎల్‌వోలు, ఎన్నికల సిబ్బంది ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీఓ శ్రీనివాస్,సంబంధిత జిల్లా అధికారులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ అన్సారి, తదితరులు పాల్గొన్నారు.†

# ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం.. రోడ్డెక్కిన రైతన్నలు

## జాతీయ రహదారిపై రాస్తారోకో... మిల్లర్ల దోపిడీని అరికట్టాలని డిమాండ్

నాగిరెడ్డిపేట్, మే16(ప్రజాజ్యోతి): ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం అమ్ముకోవడానికి అన్నదాతలు అవస్థలు



పడుతున్నారు.నాగిరెడ్డిపేట్ మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో పంటలు కోసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెచ్చి నెలలు గడుస్తున్న ధాన్యం కొనుగోలు చేయడంలో ఆలస్యం జరుగుతుండటంతో ఆగ్రహించిన రైతులు జాతీయ రహదారిపై రోడ్డెక్కి రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు.రైతులు రహదారి పై బైఠాయించడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా స్థంబించాయి. కొంతసేపు ట్రాఫిక్ కి తీవ్ర అంతరాయం ఏర్పడింది. మాల్తుమ్మెద గ్రామంలో మాల్తుమ్మెద సొసైటీతో పాటు ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని,కొనుగోలు కేంద్రం ప్రారంభించి నెలలు గడుస్తున్న కేవలం 20శాతం ధాన్యం మాత్రమే తరలించడం జరిగిందని,రెండు కొనుగోలు కేంద్రంలో సుమారు 150 లారీల ధాన్యం నిలువ ఉందని,ఇప్పటివరకు కేంద్రాల్లో ధాన్యం తూకం వేసి 6 వేల బస్తాలు నిలువ ఉందని,లారీలు రాక ధాన్యం పోక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని రైతులు వాపోయారు. కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం లారీల కొరతతో రైస్ మిల్లులకు చేరక అరిగోస పడుతున్నారని,లారీల కొరత చాలా ఎక్కువగా ఉందని అధికారులు లారీలు వచ్చేలా చూడాలని పేర్కొన్నారు.ధాన్యం కోసి ఆరబెట్టిన తర్వాత దాదాపు 10 నుంచి 18 రోజుల వరకు రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే పడిగాపులు కాస్తున్నారని ధాన్యం తూకం వేసిన తర్వాత ధాన్యాన్ని లోడ్ చేయాలంటే లారీ డ్రైవర్లు ఒక ధాన్యం బస్తాకు రూ.3 ఇస్తేనే ధాన్యాన్ని లోడ్ చేస్తామని,లేదంటే చెయ్యమని బెదిరిస్తున్నారన్నారు. రైస్ మిల్లర్లు,లారీ డ్రైవర్లు కలిసి దోచుకుంటే అధికారులు మాములుగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపించారు.సమాచారం తెలుసుకున్న ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి ఘటన స్థలానికి చేరుకొని రైతులతో చర్చలు జరిపారు.సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి లారీలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన రైతులు తహశీల్దార్ రావాలని మా రైతుల గోస వినాలని డిమాండ్ చేయడంతో ఆర్ఐ మహేష్ చంద్ర సంఘటన స్థలానికి చేరుకోవడంతో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అధికారుల హామీతో రైతులు తమ ఆందోళనను విరమించారు..అనంతరం అధికారులు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామా





సర్పంచ్ సాయిలు,గ్రామస్థులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం దిగుమతిలో మిల్లర్ల అలసత్వం

కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యం ఎగుమతి చేసిన రైస్ మిల్లర్లుకు పంపితే ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడం లేదని,మిల్లుర్లు సైతం తాలు,తేమ పేరుతో క్వింటాకు మూడు నుంచి నాలుగు వరకు తరుగుకు అంగీకరిస్తేనే ధాన్యం దిగుమతి చేసుకుంటామని కొర్రీలు పెడుతుండడంతో ఒక్కో లారీ రెండు,మూడు రోజులు మిల్లుల వద్దే ఆగిపోయాయని,మిల్లర్లతో సంప్రదింపులు జరిపి వెంట వెంటనే సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలమవుతున్నారని.రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసుకుని రైతులు ఎదురుచూస్తున్నారని రైతులు వాపోయారు.అధికారులు వెంటనే చర్యలు తీసుకోని లారీలు వచ్చేలా చూడాలని కోరారు.

### 6రోజుల నుంచి ఒక్క లారీ రాలే..
**–ఈటెల యేసయ్య, మాల్తుమ్మెద గ్రామా రైతు**



నావి 1000 సంచుల దాన్యం కోనుగోలు కేంద్రంలోనే ఉన్నాయి. ధాన్యం తూకం వేసి 6 రోజులవుతున్నా ఇప్పటి వరకు ఒక్క లారీ రాలే. మా గ్రామానికి లారీలే రావడం లేదు. ఎవరికి చెప్పిన పట్టించుకోవడం లేదు.ధాన్యం కొనుగోళ్లలో రైస్ మిల్లరు దోపిడీ చేస్తున్నారని తరుగు ఇస్తేనే లారీలను అన్ లోడ్ చేస్తున్నారని,లారీ డ్రైవర్లకు బస్తాకు రూ.3ఇస్తేనే ధాన్యం లోడ్ చేస్తామని అంటున్నారు.ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి లారీలను పంపించి ధాన్యం పోయేలా చూడాలి.

### యాసంగిలో పండించిన ధాన్యం మిల్లర్ల వద్దకు చేర్చాలంటే తల ప్రాణం తోకకు వస్తుంది..
**బోయిని నరేష్ మాల్తుమ్మెద గ్రామా రైతు**



యాసంగిలో పండించిన ధాన్యం మిల్లర్ల వద్దకు చేర్చాలంటే తల ప్రాణం తోకకు వస్తోందని నావి 800 సంచుల ధాన్యాన్ని తూకం వేసి 3 రోజులవుతున్నా ఇప్పటివరకు ఇ ప ్పటివ ర కు రైసుమిల్లుకు ధాన్యం పోలె.ఎవరికి చెప్పిన పట్టించుకోవడం లేదు. లారీ డ్రైవర్లకు బస్తాకు రూ.3ఇస్తేనే ధాన్యం లోడ్ చేస్తామని అంటున్నారు.రోజు కొనుగోలు కేంద్రంలోనే పడిగాపులు కాస్తున్నాం.ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి లారీలను పంపించి ధాన్యం తరలించేలా చర్యలు తీసుకోవాలి.

# ధరల పెంపు దారుణం

**మొదటిపేజీ తరువాయి..**

సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని సోషల్



మీడియా ఎక్స్ వేదికగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని తెలిపారు.మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని సీఎం విమర్శించారు. ఆత్మనిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్పు.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదన్నది తేలిపోయిందని సీఎం అన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని... యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని వ్యాఖ్యానించారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలిందన్నారు. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందని... ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో ఇరాన్ – ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే అంటూ విరుచుకుపడ్డారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని రేవంత్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం' అని పదే పదే ప్రకటించిందని గుర్తుచేశారు. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3 కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమే అని అన్నారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్ధాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారని... ఇది విశ్వాస ఘాతుకం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# అరెస్టుల పర్వం

**మొదటిపేజీ తరువాయి..**

ప్రశ్నలు మే 3వ తేదీన జరిగిన నీట్ పరీక్షలోని ప్రశ్నలతో సరిపోలినట్టు సీబీఐ అధికారులు వెల్లడించారు . ఇప్పటికే ఈ కేసులో పుణెకు చెందిన కెమిస్ట్రీ లెక్చరర్ పీవీ కులకర్ణిని కూడా సీబీఐ అరెస్ట్ చేసింది. కులకర్ణి గత కొన్నేళ్లుగా నీట్ ప్రశ్నాపత్రం రూపొందించే అధికారిక నిపుణుల కమిటీలో సభ్యుడిగా ఉన్నారు. కాగా, నీట్ ప్రశ్నాప్రతం లీకేజీ వ్యవహారంలో ఇప్పటివరకు ఢిల్లీ, జైపూర్, నాసిక్, పుణె, గురుగ్రామ్, అహిల్యానగర్ నుంచి తొమ్మిది మందిని సీబీఐ అరెస్ట్ చేసింది. సంచలనం సృష్టించిన 'నీట్' ప్రశ్నాపత్రం లీక్‌కు సంబంధించి కేంద్రంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ శనివారంనాడు విమర్శలు కొనసాగించారు. తక్షణం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ప్రశ్నాపత్రాల లీకేజీతో 22 లక్షల మంది నీట్ విద్యార్థులు నష్టపోయారని, అయినప్పటికీ ప్రధాని దీనిపై పెదవి విప్పడం లేదని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణం తొలగిస్తారా? స్వయంగా ప్రధానమంత్రే ఇందుకు బాధ్యత వహిస్తారా? అని ప్రశ్నించారు. 'మోదీ జీ... ధర్మేంద్ర ప్రధాన్‌ను ఇప్పుడే తొలగించండి' అని ఆ ట్వీట్‌లో రాహుల్ పేర్కొన్నారు. వైద్యకళాశాలల్లో అడ్మిషన్ల కోసం మే 3న నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ–కమ్–ఎంట్రన్స్ పరీక్షలో అవకతవకలు వెలుగుచూడటంతో దీనిని రద్దు చేశారు. దీంతో దేశంలోని నలుమూలల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. జూన్ 21 తిరిగి పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, నీట్ పరీక్షల కోసం రెండేళ్ల పాటు 22 లక్షల మంది విద్యార్థులు రేయింబవళ్లూ కష్టపడ్డారని, వారి కఠోర శ్రమ బూడిదలో పోసిన పన్నీరయిందని అన్నారు. పరీక్షలకు రెండ్రోజుల ముందే నీట్ పేపర్ వాట్సాప్‌లో డిస్ట్రిబ్యూట్ అయిన విషయం యావద్దేశానికి తెలుసునని చెప్పారు. దీనితో తనకెలాంటి సంబంధం లేదని ధర్మేంద్ర ప్రధాన్ చెబుతున్నారని అన్నారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ, యూనివర్శిటీ అధికారుల కుమ్మక్కు కావడం వల్లే విద్యావ్యవస్థకు తీవ్రనష్టం జరిగిందని ఆరోపించారు. ప్రతిభ ఆధారంగా కాకుండా సైద్ధాంతిక అనుబంధాల ఆధారంగానే వైస్ ఛాన్సలర్ల నియామకాలు జరుగుతున్నాయని అన్నారు. వైస్ ఛాన్సలర్ కావడానికి ఎలాంటి సబ్జెక్ట్ నాలెడ్జ్ అవసరం లేదని, ఆర్ఎస్ఎస్‌కు చెందిన వారైతే చాలని, ఈ విషయం యావద్దేశానికి తెలుసునని అన్నారు. ఆర్ఎస్ఎస్ ఐడియాలజీ లేకుంటే ఎప్పటికీ వైస్ ఛాన్సలర్లు కాలేరని అన్నారు. దేశంలో 80 సార్లు పేపర్ లీక్‌లు జరిగాయని, రెండు కోట్ల మంది యువత భవిష్యత్తు నాశనమైందని లెక్కలు చెప్పారు. పేపర్ లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించాలని మరోసారి డిమాండ్ చేశారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967